తయారీదారులు ఎన్. ఎస్. పేన్ వారి
"సిద్ధ మకరధ్వజ"
ఎల్లప్పుడూ వాడండి.
ఆరోగ్యమైనఆయుర్వేదమందు.పర్వతాగ్నులను నివారించుటకు, స్వప్నస్రవ బెళుగ్యులకు చక్కని టానిక్. నరముల బలపరచి. విస్తృతిని. బద్ధకాందియం,వగైరాతో బాధపడుచున్నవారికి
తయారీదారులు
ఎన్.ఎస్ పేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
8/1,19,లోయర్ చిట్ పూర్ రోడ్,కలకత్తా-1.

ఆంధ్రపత్రిక

DIRECT. OF INFORMATION & PUBLICITY, GOVT. OF ANDHRA PRADESH, NEWS PAPER RECORD FILE COPY
300902

RESEARCH CHEMICAL LABORATORIES MADRAS-4 BANGALORE-3
ఐరిస్ సిరాలు ఫౌన్ టెన్ రంగులకు కాల మంచిది.
రిసర్చ్ కెమికల్ లేబరేటరీస్, మద్రాసు-4, బెంగుళూరు-3.

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 213 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 5-11-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్రలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన, ధాన్య సేకరణ వ్యవహారాలు

నిరాయుధీకరణ సంఘంలో సమితి 81 రాజ్యాలకూ సభ్యత్వం

ఉక్కు దిగుమతి

న్యూఢిల్లీ, నవంబరు 8: పరిమిత అర్థభిలాషత్సరంలో ఉక్కు దిగుమతి విధానం గత అర్థసంవత్సరంలోని విధానం గానే ఉంటుంది. ఈ వ్యవధిలో దేశంలో ఉత్పత్తిఅయ్యే ఉక్కుతో పాటు రష్యానుండి రెండున్నర లక్షల టన్నులు, అమెరికానుండి 8½ లక్షల టన్నుల దిగుమతి చేసుకోవాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. అమెరికా నుండి జరిగే దిగుమతికి ఆ దేశాన్యాయమని అభివృద్ధి నిధినుండి వచ్చేఋణాన్ని వినియోగించుకొంటారు. స్వ. వి.

భారత, యుగోస్లావ్ తీర్మానానికి రాజకీయ సంఘం ఆమోదం

ఐక్యరాజ్యసమితి, నవంబరు 3: సమితిలోని 81 రాజ్యాలకూ వచ్చే సంవత్సరం నిరాయుధీకరణ సంఘంలో సభ్యత్వం ఇవ్వాలని భారత, యుగోస్లావియా ప్రతినిధులు ప్రతిపాదించిన తీర్మానాన్ని రాజకీయసంఘం ఆమోదించింది.

ఈ తీర్మానం ప్రకారం వచ్చే ఏడాది సమితిలోని 81 రాజ్యాలూ నిరాయుధీకరణ సంఘంగా వ్యవహరిస్తాయి. ప్రస్తుతం నిరాయుధీకరణ సంఘంలో 25 దేశాలకు మాత్రం సభ్యత్వం ఉంది.

ఈ తీర్మానంపై జరిగిన ఓటింగులో ఫ్రాన్సు, హంగేరీలు తప్ప మిగిలిన దేశాలన్నీ తీర్మానానికి అనుకూలంగా ఓటుచేశాయి. ఈ ఓటింగు ముందు 81 రాజ్యాల సంఘం సంతరించి నిర్దిష్ట కార్యక్రమాల పరిశీలనకు వేరు వేరు సంఘాలను ఏర్పాటు చేయాలని అమెరికా, బ్రిటన్ ప్రతిపాదించాయి. భారత ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ ఉభయ పక్షాలకూ అంగీకార ప్రతిపాదనను చేసేందుకు జరిపిన నిర్విరామ కృషి ఫలితంగా ఈ తీర్మానాన్ని ఆమోదించారు. తీర్మానాన్ని ప్రతిపాదించడంలో యుగోస్లావియా కూడా చేరింది.

ఈ సంఘంలోని సభ్యత్వ దేశాల ప్రతినిధులలో నూతనంగా ఏర్పడిన అంతర్జాతీయ నిరాయుధీకరణ సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందని సమితి కార్యదర్శి హామర్ షెల్డ్ ఈ తీర్మానం ఆదేశిస్తోంది. ఈ సమావేశం కొత్త సంవత్సరం ప్రారంభంలో జరుగవచ్చునని అనుకుంటున్నారు.

మరి మరి సంఘాలలాగా ఈ 81 రాజ్యాల సంఘాన్ని విభజించాలని అమెరికా, రష్యా, బ్రిటన్‌లు ప్రతిపాదించిన సవరణను భారత ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ అంగీకరించారు. నిరాయుధీకరణ సమస్యలను వచ్చే సంవత్సరానికి మాత్రం సమితి సభ్య రాజ్యాలన్నీ చర్చిస్తాయి.

నిరాయుధీకరణ సమస్యపై ఇంతకుముందికలిసి ఒప్పందానికి రావడంసాధ్యం కాదనీ, కాని 81 రాజ్యాలూ కలిసి ఈ సమస్యను పరిశీలించడంలో సమితి తన బాధ్యతను నిర్వర్తించే అవకాశం ఉన్నదనీ బ్రిటిషు ప్రతినిధి కమాండర్

(శ్రీ వ పేజీ చూడుడు)

శ్రీజా విషయాలలో ముఖ్యంగా శ్రీశైల్ ఆటలో విశేష కృషిచేసిన డాక్టర్ విజయానంద్‌కు (విజయనగరం) రాష్ట్రపతి రాజేంద్రబాబు ఇటీవల 'పద్మభూషణ్' బిరుదు ప్రసాదించారు.

"రాష్ట్ర దురభిమానాలను వదిలి, దేశంకోసం కృషిచేయండి"

ప్రజలకు నెహ్రూ విజ్ఞప్తి: కాంగ్రెస్‌యొక్క అవసరాన్ని గూర్చి ప్రసంగం

ఇండోర్, నవంబరు 8: రాష్ట్రీయ దురభిమానాలను, మతోన్మాదాలను వదలిపెట్టి దేశంయొక్క అభివృద్ధికోసం ప్రజలంతా కలసి పనిచేయాలనీ, పరిశ్రమలన్నీ, వ్యవసాయంలోను అధికోత్పత్తి సాధించేవిధంగా అంతా సమన్వయంతో పనిచేయాలనీ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇక్కడ జరిగిన బహుసభల్లో మాట్లాడుతూ కోరారు.

తమ ఒక్కరోజు ప్రధాన మంత్రి కాబట్టి ఈ సభలో మాట్లాడారు. ఐదు సభలకు విదూరంగా ప్రేక్షకులు వచ్చారు. ఆకాశి జరిగిన బహిరంగసభకు శిక్షితులకు పైగా జనంవచ్చి ప్రధాన మంత్రి ప్రసంగాన్ని విన్నారు.

ఈ సభల్లో ఒకటొక సభలో శ్రీ నెహ్రూ, ఎన్నివిధాలుగా భారతదేశం ప్రపంచంలోని ఇతర దేశాలకు సమకూడిపోవుతున్నదో వివరించారు: "మనం ఇంకా పారిశ్రామిక విప్లవాన్ని పూర్తి చేసుకోవలసి వుంది. ఈ విప్లవం 100 సంవత్సరాల క్రిందటనే పాశ్చాత్యదేశాలలో పూర్తయిపోయింది. మనం ఇప్పుడు దాన్ని పూర్తిచేసుకుని, అణుశక్తి యుగంలో అడుగుపెట్టవలసి వుంది" అన్నారు.

శ్రీ నెహ్రూ నేడు హోల్కార్ కళాశాలలో ఒక భవనానికి శంకుస్థాపన చేశారు. మురికివాడల నిర్మూలన కార్యక్రమాన్ని అనుసరించి నిర్మించిన రెండు ఆదర్శగృహాలకు ప్రారంభోత్సవం చేశారు. కార్మిక కార్యక్రమాల శిక్షణశాలలను ప్రారంభించారు. ఈ కళాశాల హిందూస్తాన్ మజ్దూర్ సేవక సంఘంవారి యాజమాన్యంలో నడుస్తోంది. ఆ తర్వాత స్థానిక కార్యక్రమాల సభలోను, ఒక బహిరంగ సభలోను మాట్లాడారు.

తమ అన్నిచోట్ల మాట్లాడినమాటలలోను ప్రధానమంత్రి దేశం సమస్యలనుగురించే ముఖ్యంగా మాట్లాడారు. మధ్యే మధ్యే అంతర్జాతీయ వ్యవహారాల ప్రసక్తి కూడా వచ్చింది.

శ్రీ నెహ్రూ ఇవ్వాళ ఉదయమే ఈ నగరం వచ్చారు. విమానాశ్రయం నుంచి రెసిడెన్సీకి బోతూవుండగా, దారిపొడుగునా జనం నిల్చి ఆయనకు స్వాగతం పలికారు. రెండుచోట్ల జనసందోహం మనుష్యులు నిలిచి "నెహ్రూ-జిందాబాద్ ఒప్పందం అంతం కావాలి"—అంటూ నినాదాలు చేశారు.

కార్మిక కార్యక్రమాల శిక్షణశిబిరంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి యిలా అన్నారు: "దేశంలో అందరికీ సమానావకాశాలు ఇస్తూ, అభివృద్ధి కార్యాన్ని పొగిస్తూ వున్నంతకాలం, ప్రభుత్వం పెట్టుబడిదారీ పద్ధతిని అనుసరిస్తోందో, లేకపోతే ఇంకా ఏ "ఇజం"ను అనుసరిస్తోందో, చర్చించడం అవసరం. పెట్టుబడిదారీ దేశాలలో ప్రజలు పని చేయమనడానికి తప్ప, పెట్టుబడిదారీ పద్ధతిని అనుసరిస్తున్నా, కమ్యూనిస్టు పద్ధతిని అనుసరిస్తున్నా, ప్రజలు పనిచేయకపోతే అభివృద్ధి అంటూ వుండదు.

"ఇప్పుడు మనం వస్తూత్పత్తిని అధికం చేసుకొని, ఈ అభివృద్ధిని సాధించాలని పెట్టుకున్నాము. విలాయిలోను ఇంకా ఇతర ప్రదేశాలలోను ఉక్కు కర్మాగారాలు, భారీవిద్యుద్యంత్రాలను నిర్మాణాలు నిర్మించుకుంటున్నాం. పరిశ్రమలకు ఈ ఉక్కు, ఈ విద్యుద్యంత్రాలు కావలసి వుంటాయి. కాబట్టి మనం కష్టపడి పనిచేయాలి. మన ప్రజలు, తిల్లిదండ్రులు వంటివి."

ఈ సభలో కార్మికమంత్రి శ్రీ సంజీవ రెడ్డి మాట్లాడారు. భారతీయ జాతీయ కాంగ్రెస్ కార్మికులను గురించి, వారి గొప్పతనాన్ని గురించి అనేక విధాలుగా మాట్లాడారు. కార్మికుల కష్టాలను దృష్టిలో, వారి సత్వరాభివృద్ధిలో సమకూర్చడానికి భారతీయ జాతీయ కాంగ్రెస్ పనిచేస్తున్నదని చెప్పారు.

కాంగ్రెస్ కార్యకర్తల సభలో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ ఇల్లా చెప్పారు: "కాంగ్రెస్‌లో కొత్తమనుష్యులు ఎక్కువ. యువకులు ఎక్కువ. కాంగ్రెస్‌లోకి వారిని ఎక్కువగా చేర్చుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ బలపడుతుంది. అంతేగాని, యువకులు కాంగ్రెస్‌లో గాలవాదాలతో పనిచేయకుండా నష్టంగద

డేరాలు, తారపాలిన్స్
తయారు చేయువారు:
సూబాషా అండ్ కో.,
12, జకారియవీధి, కలకత్తా.
ఆంధ్రప్రదేశ్ కు సోల్ ఏజంటు:
పెనుపోతుల సూర్యనారాయణరావు.
సాదుర్లకోట.

చిట్ టెండరు నోటీసు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ డివిజన్, విజయవాడ, వారు విజయవాడలోని తమ ఆఫీసునందు 15.12-58 తేదీన మ॥ 8 గం॥ల వరకు "విజయవాడ వాటర్ సప్లయి అభివృద్ధి పనుల II వ స్టేజిలోని 3.25 లక్షల గాలనుల కపాసిటీ గల ఆర్. సి. సి. ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్ కట్టుట"కై సీలు చేసిన టెండర్లు K-I (లంప్-సమ్) కంట్రాక్టు పద్ధతిన దాఖలు చేసికొని ఆ దినము సా॥ 3-30గంటలకు తెరువబడును. పై పనికి ఎస్టిమేటు సొమ్ము రు. 8150/-.

టెండరు డాకుమెంట్లు కావలసిన వారు రూ॥ 1 టికి రు. 7-14 న. పైసలు (సేల్సుటాక్సుతో కూడా చేరినవి మొత్తం) ఎగిక్యూటివ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ డివిజన్, పోస్టుబాక్సు నెం. 865, విజయవాడ-2 (ఆంధ్రప్రదేశ్) వారికి చెల్లించి పొందవలెను. ఈ సొమ్ము యే స్థితిలోగాని తిరుగరాదు. టెండరు డాకుమెంట్లు 6-11-58నుండి10-12-58 తేదీవరకు లభించును.

సి. ఆర్. రామప్రసాద్,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (పి.హెచ్)
విజయవాడ.

నోటీసు

నూనె, బియ్యం, పిండి మరలు గలిగియు, ప్రక్కనే నివాసమునకు వీలైన పెద్ద యిండ్లు, గొడవునులు గలిగి ఖమ్మం మెట్టు జిల్లా, ఎల్లందులోనుండు బి.ఇ. నర్సింగ్ & సన్సు అనే ఫ్యాక్టరీని శ్రీ జి. ఎస్. పురుషోత్తం ఆఫీషియల్ రిసీవర్, సికింద్రాబాద్ వారి అనుమతితో విక్రయింపబడును, లేదా యిజారాకు యివ్వబడును. పదరు ఫ్యాక్టరిని యెవరైన దానికి సంబంధించిన ఇండ్లు, గొడవునులతో సహా కొనదలచినగాని లేక యిజారాకు తీసికోదలచినగాని, వారు తమ ఆధారము పదరు ఆస్తికి తాకట్టు పెట్టి లోను పొందియున్న యీ క్రింది సంతకము దారుకు గాని లేక ఆఫీషియల్ రిసీవర్, పెయింట్ హౌస్ రోడ్, సికింద్రాబాద్, వారికిగాని వ్రాసి సంప్రదించవలెను.

పెత్రటరీ,
లక్ష్మీ ప్రసాదులు బ్యాంకు లిమిటెడ్,
గన్ఫౌండ్రీ రోడ్, హైదరాబాద్, (ఎ.పి.)

నోటీసు

పబ్లిక్ వర్క్సు శాఖ, ఆంధ్రప్రదేశ్

1. ఈ దిగువ పుదహరించిన పనికొరకు సీలువేసిన టెండర్లు కాగారుపు సాగర్ కుడికాల్వ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరుగారిచే హిల్ కాలనీ, విజయపురి కార్డ్, వారి ఆఫీసునందు 29-11-58 సాయంత్రము 4 గంటలు వరకు తీసుకొనబడును.

2. టెండరు ఫారముల ఖరీదు అమ్మకంపన్నుతో సహా రూ. 8.16 ఎనిమిది రూపాయల, పదహారు నయా పైసలు.

3. టెండరు ఫారములకొరకు దరఖాస్తులు 18-11-58 తేదీ లోపుగా పంపవలెను.

4. టెండరు ఫారములు 19-11-58 తరువాత యివ్వబడును.

5. కంట్రాక్టు ఫారము - లంప్ సమ్.

6. టెండరు ఫారముల ఖరీదు పే అండ్ అకౌంట్సు ఆఫీసరు నెం. 8, విజయపురి కార్డు వారిచేర స్టేట్ బ్యాంకులో చెల్లించి పదరు డ్రాపు టెండరు ఫారముల దరఖాస్తులతో జతపరచి పంపవలయును.

నెం.	పని వివరము	బయానాధనము డిపాజిట్	సెక్యూరిటీ డిపాజిట్	కంట్రాక్టు కాలపరిమితి
1.	బుగవాగు డామ్ మై. 1/2+880 నుండి 1/4+880 వరకు దిగువ రాతిటో ఫిల్టర్ బెడ్స్ మొ. పనులు.	రు. 6,700	రు. 6,700	4 నెలలు

(సం) ఎం. ఎ. రహమాన్,
సూపరింటెండింగు ఇంజనీరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
టెండరు నోటీసు

.....సప్లయి చేయుటకు టెండరు, అని తగు విధంగా కవరుపై వ్రాయబడి సీలువేసిన టెండర్లు—మూడు కాపీలు—దిగువ పంతకం చేసిన అధికారిచే స్వీకరింపబడును. హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. టెండర్లు స్వీకరించు, తెరచు తేదీలు, సమయాల వివరాలు దిగువ పేర్కొనబడినవి.

వరుస నెం.	స్పెసిఫికేషన్ నెం.	సప్లయి చేయు వస్తువులు	స్పెసిఫికేషన్ల వల	టెండరు స్వీకరించు తుది గడువు తేదీ సమయం	టెండర్లు తెరచు తేదీ సమయము
1.	ఎపిటి/65/58	ఎ. సి. యస్. ఆర్ కండక్టర్ మరియు సహాయక సామగ్రి	రు. 20-40	10-12-1958 సా. 4 గం.	11-12-1958 సాయంత్రం 3 గంటలు.
2.	ఎపిటి/66/58	ఎర్థింగ్ రాడ్	10.20	9-12-1958 సా. 4 గం.	10-12-58 సా. 3 గం.
3.	ఎపిటి67/58	66 కె.వి 33 కె.వి. సస్పెన్షన్, టెన్షన్ స్ట్రింగులు	10-20	8-12-1958 సా. 4 గం.	9-12-58 సా. 3 గం.
4.	ఎపిటి/68/58	రీయిన్‌ఫోర్స్డ్ కాంక్రీట్ పోల్స్	10-20	8-12-1958 సా. 4 గం.	9-12-58 సా. 3 గం.

అవసరమైన వివరాలకు స్పెసిఫికేషన్ల కాపీలు, దిగువ పంతకం చేసిన అధికారినందుండి హైదరాబాద్ స్టేట్ బ్యాంకులోగానీ, రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలలోగానీ, ఆంధ్రప్రదేశ్‌లోని ట్రెజరీలలోగాని XLVI-నంబరు తేదీయిన ఎపిటి-58 స్పెసిఫికేషన్ అమ్మకాలు-ఆంధ్రప్రదేశ్ విక్రయశాఖ అనే పేరు క్రింద జమకట్టిన తలవారీ మొత్తం పొందవచ్చును.

స్పెసిఫికేషన్ల కరీదు క్రింద చెప్పిన జమలు ఏ పరిస్థితులలోనూ మురలా ఇవ్వబడవు. నువిజయను బ్యాంకు ఆఫ్ ఇండియా, కొఠ్ఠం, హైదరాబాద్ ఆంధ్రకాలనీ బ్రాంచి మేనేజరు, 10 2.8 ఇంటెర్నేషనల్ మంజిల్, ఎ.పి. బాగ్, హైదరాబాద్, ఫోన్: 25804, లింతి చియవామా పెరేడ్.

సూపరింటెండింగ్ ఇంజనీర్,
మెకానికల్, ఎలెక్ట్రికల్.

పంజరాల్లో స్త్రీలు

పర్దా ఆచారంపట్ల నెహ్రూ ఉక్రోశం

ఇందూర్, నవంబరు 8: ఒక స్త్రీని పర్దాలో ఉండటం చూచినప్పుడు తనకు ఉక్రోశం వస్తుందని యిక్కడి ఒక బహిరంగ సభా వేదికలో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ చెప్పారు. 'పర్దా ఆచారం పంజరమని నేనంటాను. నా సోదరీమణులను ఆపంజరంలో చూచినప్పుడల్లా నాకు ఒళ్ళు మండిపోతుంది. ఎవరైనా పర్దాలో ఎటా ఉండగలరో, వారు ఆరీ కొకుండా ఉండి' అని ప్రధాని వెల్లడించారు.

పర్దా ఆచారాన్ని పాటించటం బుజిహీనతి తప్ప మరేమీ కాదన్నారు శ్రీ నెహ్రూ.

ప్రాథమిక పాఠ్యాయుల బహు స్వల్పజీతంపై నెహ్రూ విచారణ

ఇందూర్, నవంబరు 3: ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు బహు స్వల్పజీతం యివ్వటం తమకు సిగ్గు చేటుగా ఉందంటూ, అయితే యీ పరిస్థితిని సరిదిద్దటానికి ఏమీ చేయలేనని శ్రీ నెహ్రూ తెలిపారు.

శివాజీ నాట పోటీలు: కె. వి. యస్. శాస్త్రి ప్రకటన

ఆంధ్రనాటక సంఘ కార్యదర్శి శ్రీ కె. వి. యస్ శాస్త్రి ఇలా ప్రకటిస్తున్నారు:

"ఆంధ్రనాటక సభ అధ్వర్యాన 1959 జనవరిలో జరుగనున్న, 'శివాజీ' నాటక పోటీలకు దరఖాస్తులు పంపేందుకు గడువు నవంబరు 15. ప్రవేశ నియమం వగైరాలనుగురించిన వివరాలను, దరఖాస్తు ఫారాలను, ఆంధ్రనాటక సభ కార్యదర్శికి రు 2-8-0 పంపి తెప్పించుకోవచ్చును. నాటకంలో పురుషపాత్రలు 5, స్త్రీ పాత్రలు 2".

హిందీ ప్రచార చరిత్ర: ఆంజనేయశర్మ ప్రకటన

హైదరాబాదు, అక్టోబరు 31:— దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర కార్యదర్శి శ్రీ బేమూరి ఆంజనేయశర్మ ఇలా వ్రాస్తున్నారు:

"హిందీ ప్రచార చరిత్ర పంపవలసినదిగా పలువురు హిందీ ప్రచారకులు ఉత్తరాలు వ్రాస్తున్నారు. చరిత్ర అచ్చు పూర్తి అయినది. టైటింగ్ లో వున్నది. 1959 జనవరిలో ప్రతులు అమ్మకానికి సిద్ధం కాగలవు."

రాష్ట్రవార్తలు

విజయవాడ

వి. ఎ. డి. సంఘంవారు పూర్ణానందంపేటలో తమ కార్యాలయంలో గతనెల 26 వ తేదీ సాయంత్రం శ్రీ యం. రామచంద్రరావు అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరుపుకొని, కార్యవర్గం ఎన్నుకున్నారు. శ్రీ జి. శ్రీనివాసరావు: అధ్యక్షులు; శ్రీ యం. రామచంద్రరావు, ఉపాధ్యక్షులు; శ్రీ యం. ఆర్. చిరంజీవి, కార్యదర్శి; శ్రీ జి. రామచంద్రరావు, సహాయ కార్యదర్శి; శ్రీ కె. వై. కోటేశ్వరరావు, కోశాధికారి; శ్రీ జి. వి. ప్రసాద్, ఆడిటర్; శ్రీయుతులు యం. విజయకుమార్, సర్కార్ అప్పారావు, యం. వి. సుబ్బారావు సభ్యులు.

బందరు

సాహిత్యమిత్రమండలి శ్రీ భాస్కరి గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన బహిరంగసభ యేర్పాటుచేశారు. శ్రీ విడియాల చంద్రశేఖరరావు అధ్యక్షులను, ప్రముఖ సినీనూరచయిత శ్రీ రావూరు సత్యనారాయణను, సభికులకు పరిచయం చేశారు. "రచయిత-నిత్య జీవితం" అను విషయంపై శ్రీ రావూరు ఉపన్యసించారు. అధ్యక్షులు రావూరు వారి ప్రసంగాన్ని ప్రశంసిస్తూ రచయితల యిక్కట్లను వివరించారు. యస్. టి. జి. యల్. పెరుమాళ్ళాచారిగారు వందనసమర్పణ జేశారు.

తిరువూరు

శ్రీ వెంపటి పురుషోత్తం బోర్డు ఉన్నత పాఠశాలలో ద్వితీయ పంచవర్ష ప్రణాళిక, విద్య, ఉపాధ్యాయుల కర్తవ్యం, మొదలగు విషయాలను గురించి ఉపన్యసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చోడవరపు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులందరు పురుషోత్తంగారికి స్వాగతమిచ్చి తమ కష్టములను వివరించుకున్నారు.

గురజనాపల్లి

పంచాయితీబోర్డుకు శ్రీ పబ్బిసేటి వెంకయ్య అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులు: శ్రీయుతులు పబ్బిసేటి శ్రీరాములు, కొప్పిసెటి చిన వెంకటరావు, బన్నపల్లి సూర్యారావు, చెల్లే దేవదాసు, శేషా నారాయణుడు, కర్రి ధనరాజు, పబ్బిసేటి అమ్మాయమ్మ అనే అమ్మిరాజు, పాలెపు ధనరాజు.

మదనపల్లి

శ్రీ బేమూరి ఆంజనేయశర్మ అధ్యక్షతను చిత్తూరుజిల్లా హిందీప్రచారక మండలి స్థాపన జరిగినది. శ్రీ శిర్మ దక్షిణ భారత హిందీప్రచార సభ-ఆంధ్ర నియమావళిలో హిందీ ప్రచారకులకు కల్పించిన ప్రాముఖ్యం వివరించారు. కార్యవర్గ సభ్యులు: అధ్యక్షులు: శ్రీ బేమూరి సుబ్బారావు, ఉపాధ్యక్షులు: శ్రీ జి. కేశిరెడ్డి, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎం. శంకరరాజు, సహాయ కార్యదర్శి: శ్రీ కె. దొరస్వామిరెడ్డి.

కోసిగి

శ్రీ యస్. రామారావు అధ్యక్షతను హిందీ ప్రేమియుల సభ జరిగింది. మధ్యాంధ్రమండల హిందీ అర్థసెజరు శ్రీ నండూరి కోటిశాస్త్రాచార్యులు ఆంధ్ర ప్రదేశ్ లో హిందీప్రచారం, ప్రేమిమండలివలన కలిగే ప్రయోజనాలను వివరించారు. శ్రీ నభాతే విఠలరావు (ఆదోని ప్రేమిమండలి కార్యదర్శి) హిందీ నేర్పేందుకు ప్రేమిమండలుల కృషిని తెలిపారు. శ్రీ యం. నిజలింగప్ప విద్యవలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ హిందీ నేర్చవలసిన అవసరం చెప్పారు. శ్రీ వై. సింహాద్రి శాస్త్రి ఉపన్యసించారు. ప్రేమిమండలి నిర్మించేందుకు, నిశ్చయించారు. శ్రీ వై. రాఘవేంద్రస్వామి ధన్యవాదము లర్పించారు.

నూజివీడు

యువజన కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ మలెల సుబ్బారావు ఆధ్యక్షతన సమావేశమై నూజివీడు అగ్నిప్రమాద బాధితులకు ధీర్ఘకాలపు అప్పులు వెంటనే మంజూరు చేయవలసినదిగాను, నూజివీడుకు 3 మైళ్ళలో వున్న పరవపేట అడవిని ప్రభుత్వం స్వాధీనపరచుకొని దానిపై జీవించే, సుమారు 10 గ్రామాల పేద ప్రజలకు జీవనోపాధి కలుగచేయవలసినదిగాను, కోరుతూ తీర్మానించారు.

బాపట్ల

కోటరీక్ బీ సమావేశం గతనెల 28 వ శ్రీ కె. సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. శ్రీ రామారావు కార్మిక చట్టాలు గురించి ప్రసంగించారు.

వడ్లమన్నాడు

హరిజన దినోత్సవం బందరు తహశీల్దారు ఆధ్వర్యాన గత నెల 30 వ జరిగింది. సభికుడు శ్రీ కె. సుబ్బరాజు అధ్యక్షత వహించారు. శ్రీ లంకా వెంకటాచలమ్ము ఉత్సవానికి ప్రారంభం తేశారు. శ్రీ జి. కోటేశ్వరరావు ప్రసంగించారు. పాఠశాల్లో కార్యక్రమం అమలుపరిశారు.

కాట్రావులపల్లి

హరిజన దినోత్సవ సందర్భంలో శ్రీ ఏలేటి వెంకట్రాజు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ మల్లి ఫణిశాస్త్రి, శ్రీ కాటూరి సూర్యచంద్రరాజు, శ్రీ కె. జానకి రావు, ఉపన్యసించారు. శివాలయంలో సమష్టి ప్రార్థనలు జరిగాయి.

కాకినాడ

భారత-చైనా సాంస్కృతిక సంఘ సమావేశం గతనెల 29 న శ్రీ పి. వెంకట నారాయణ అధ్యక్షతన జరిగింది. నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షులు శ్రీ పి. వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు- శ్రీ కమూరి సుబ్బారావు, శ్రీ టి. ఎస్. యన్. రెడ్డి. కార్యదర్శి- శ్రీ తాడి జగన్నాథరావు, సహాయ కార్యదర్శి- శ్రీ డి. వెంకటేశ్వరరావు.

బళ్లారి

శ్రీ శాంతాబాయి అయుర్వేద ఆస్పత్రికి జిల్లా వైద్యాధికారి శ్రీ జె. జె. భర్మరాజ్ గతనెల 22 వ ప్రారంభోత్సవం చేశారు. ఇందులో 20 మంది రోగులకు మంచాలు ఏర్పాటుచేశారు. శ్రీ డి. వేణుగోపాలాచారి స్వాగతమిచ్చారు. శ్రీ వెంకటరమణ వందన మర్పించారు.

దుగ్గిరాల

హరిజన దినోత్సవసభకు శ్రీ నండూరి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. శ్రీ కె. యస్. ప్రకాశంపంతులు ప్రారంభించారు. శ్రీ జి. కృపాలని, శ్రీ యలమంటి లోకనాథరావు, శ్రీ కండవల్లి కోటయ్య శ్రీ కలపర్తి ఆదయ్య, శ్రీ ఈదర వెంకట్రామయ్య హరిజన దినోత్సవ ప్రాముఖ్యం వివరించారు. ఉదయం శ్రీ నండూరి ప్రసాదరావు హరిజనవాడలో పతాక ప్రతిష్ఠచేశారు. బాలబాలికలకు బహుమతులు పంచారు.

రాగులపాడు

భారత సేవక సమాజం బాలికల శిక్షణ శిబిరం ముగింపు టుత్సవం గతనెల 24 వ జరిగింది. శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. అధ్యక్షులు మూటాడుతూ క్రమశిక్షణ, దేశాభివృద్ధి కృషిలో మహిళల తోడ్పాటు, వివరించారు. జిల్లా కలెక్టరు శ్రీ యస్. యాగంటి ప్రసంగిస్తూ సేవాప్రవృత్తి అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. పచ్చీలం పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. శ్రీ జి. ఆర్. లింగం, శ్రీ లక్ష్మణరావు, శ్రీ రామశేషయ్య, శ్రీ ఆర్. సుల్తాన్, ఉపన్యసించారు. శ్రీ వి. రామిరెడ్డి బహుమతులు పంచారు.

రాజోలు

ఉన్నత పాఠశాలలో 18 మంది పాఠశాలలు ఉపాధ్యాయులుగ మరి 7 మంది ప్రధానోపాధ్యాయులుగ, పనిచేసి పదవిమించి విరమించిన శ్రీ యర్రమిల్లి అగస్తిరాజు గౌరవార్థం మిత్రులు, శ్రేయోభిలాషులు, పూర్వ విద్యార్థులు, న్యాయవాదులు క్లబ్ పక్షాల పక్షాన సభ ఏర్పాటు చేశారు. ఎనుగు సభా సభ్యులు శ్రీ రుద్రరాజు రామలింగరాజు అధ్యక్షత వహించారు. చిరంజీవి శ్రీనివాసరావు ప్రార్థనపద్యాలను గానంచేశారు. శ్రీ మన్న వారాయణరావు సభను ప్రారంభించారు. శ్రీయుతులు మామిళ్లపల్లి రామశాస్త్రి, అయ్యగారి నరసింహమూర్తి ప్రభృతులు శ్రీ అగస్తిరాజు గుణగణాలను ప్రశంసించారు. శ్రీ అగస్తిరాజు ఉచితరీతిని సమాధానమిచ్చారు. అతిథులకు తేనీటి విందు చేశారు. శ్రీ అగస్తిరాజుకు నూతనవస్త్రములు, ఒక ఫిల్మ్స్ రేడియో పెట్టు బహూకరించారు.

ఎడ్లబండితోను కారుతోను బస్సుఢీ

బస్సుడ్రైవరు నిర్దోషని తీర్పు

నరసాపురం, అక్టోబరు 31: ఈ సంవత్సరం ఫిబ్రవరి 17వ తేదీన పాలకొలు నరసాపురం మధ్య అజాగ్రత్తగా బస్సును నడిపి, ఒక కారుతోను, రెండు ఎడ్లబండితోను బస్సు ఢీకొనేటట్లుగా చేశాడని డ్రైవరు మహమ్మద్ అబ్దుల్ జబ్బారుపై పోలీసులు తెచ్చిన అభియోగాన్ని ద్వితీయ శ్రేణి మేజస్ట్రేట్ శ్రీ బి. ఎ. బి. శాస్త్రి విచారించి,ముద్దాయినిర్దోషనితీర్పు చెప్పారు.

ప్రమాదంలో ఒక ఎద్దు మరణించింది, బండితోలుతున్న శ్రీ పెడికొల రామారావుకు గాయాలు తగిలాయనీ, చిన్న కొడుకు కొంత నష్టం సంభవించిందనీ పోలీసులు మేజస్ట్రేట్ కు విన్నవించారు. నేరారోపకుల తరఫున 14 మంది సాక్షులను విచారించారు. బస్సును తక్కువ వేగంతో నడుపుతున్నా, చిన్న కొడుకు హారన వల్ల ఎద్దు బెదరి బస్సును ఢీకొన్నాయనీ, తిరుగుబండి కొలువులో పడిందని ముద్దాయి తరఫున సాక్షులు చెప్పారు.

మేజస్ట్రేట్ తమ తీర్పులో ముద్దాయి బస్సును అజాగ్రత్తగా నడిపి, బుద్ధిపూర్వకంగా ప్రాణనష్టం కొనితెచ్చి, ఆస్తి నష్టం కొనితెచ్చి కలిగించలేదనీ, అందువల్ల శిక్షాస్మృతి 251-ఎ సెక్షన్ ప్రకారం నేరాన్ని కొట్టివేస్తున్నామనీ పేర్కొన్నారు.

ముద్దాయి తరఫున శ్రీ శ్రీపాదసుబ్రహ్మణ్యం, నేరారోపకుల తరఫున శ్రీ ఇర్రంకి శ్రీ రామమూర్తి వాదించారు.

పచ్చయప్ప హైస్కూలు సంతాపం

మద్రాసు, నవంబరు 3: పచ్చయప్ప కళాశాల హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు సమావేశమై శ్రీ సాని వెంకటాచలశెట్టిగారి శ్రద్ధాంజలి సంతాపం తెలుపుతూ తీర్మానం చేశారు.

కీర్తిశేషుని గౌరవార్థం ఈ హైస్కూలును గోవిందనాయకన్ పెరికంటి స్కూలును నేడు మూసివేశారు.

కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వంపోతేఅరాచకమే!

శ్రీ ఎ. కె. గోపాలన్ హెచ్చరిక

గుంటూరు, నవంబరు 2: కాంగ్రెసుపక్షం కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని అక్రమ పద్ధతులద్వారా కూలద్రోసినట్లయితే అక్కడ వేరొక ప్రభుత్వం అంటూ పని చెయ్యలేదనీ, ఇందువల్ల అరాచకం ప్రబలటంతప్ప ఫలిత మేమీ ఉండదనీ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ఇటీవల ఈ పట్టణంలో కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యాన ఏర్పాటయిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ హెచ్చరించారు.

సభకు పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహం అధ్యక్షత వహించారు. పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ కె. నాగయ్య శ్రీ గోపాలన్‌కు స్వాగతం చెప్పారు. వివిధ కార్మిక సంఘాల తరఫున పూలహారాలు వేశారు.

శ్రీ గోపాలన్ తమ ఉపన్యాసంలో ఇటీవల పాకిస్తాన్‌లో ఏర్పడిన సైనిక పరిపాలనను ప్రస్తావించి ఇలా అన్నారు: "పాకిస్తాన్‌లో సైనిక పరిపాలనవల్ల, ప్రజాస్వామ్య ఆశయాలను అణిచివేయడంతోపాటు, బ్రిటన్ అమెరికాల సామ్రాజ్య తత్వం బలపడే అవకాశం ఉంది. సైనికుల తిరుగుబాటు రావడం పాకిస్తాన్ శత్రువు, భారత దేశానికీ, ప్రపంచంలోని ఇతర దేశాలకు కూడా హానికరం. పాకిస్తాన్‌లోని ప్రజాస్వామ్య పక్షాలు, తమ దేశం అమెరికాతో చేసుకున్న సైనిక ఒప్పందాలను, భారత దేశంపట్ల అనుసరిస్తున్న వైఖరిని ప్రతిఘటిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులలో పరోక్షజనులందరికీ ఓటింగుహక్కు కల్పించి ఎన్నికలు నిర్వహించి నట్లయితే, ప్రజాస్వామ్యశక్తులు బయటపడి పాకిస్తాన్ చేసుకున్న సైనికఒప్పందాలను ఎదిరించగలవని అధికారంలో ఉన్నవారు భయపడ్డారు. పైపెచ్చు ఈశక్తులు కాశ్మీరు వివాదం పరిష్కారం సందర్భంలో భారతదేశంతో మైత్రిని బలపరచవచ్చునని వీరు భావించారు. అందుకే సైనిక తిరుగుబాటును ప్రేరేపించారు. ఆ దేశంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న సైనికనియంత చేస్తున్న ప్రకటనలను ఆధారంగా చేసుకుని, భారత దేశంలోని ప్రజలెవరైనా సైనిక పరిపాలనవల్ల పాకిస్తాన్ ప్రజల పరిస్థితులు బాగుపడుతాయని భావించడం కేవలం మూర్ఖత్వం."

"అయితే ఇరాక్, ఈజిప్టులలో వచ్చిన సైనిక తిరుగుబాటులు సంగతి వేరు. ఆదేశాలలో బ్రిటిష్ సామ్రాజ్య తత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్నారు. అందుచేతనే భారతదేశంతో సహా అన్ని దేశాలవారు, వారిని బలపరిచారు. పాకిస్తాన్‌లోని పరిస్థితులకు, ఈజిప్టు, తదితర అరబ్ దేశాలలోని పరిస్థితులకు ఎక్కడా పోలిక లేదు. అరబ్ దేశాల సమైక్యత బలపడటాన్ని పాకిస్తాన్ పరిపాలకులు సహించలేదు."

కేరళ ఆహార పరిస్థితి

కేరళలో ఏర్పడిన ఆహార పరిస్థితిని గూర్చి మాట్లాడుతూ శ్రీ గోపాలన్ ఇలా అన్నారు: "కాంగ్రెసు నాయకులు కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలద్రోయాలని ప్రయత్నిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆహార ధాన్యాల సరఫరాను నిలిపివేసి అక్కడ ఆహారకొరతను కల్పించారు. మరోవైపున, ఆకలియాత్రలు, సత్యాగ్రహాలు నడుపుతున్నారు. ఈ పరిస్థితులలో కేరళ రాష్ట్రానికి ధాన్యం, బియ్యం తరలించి, కృత్రిమంగా ఏర్పడిన ఆహార కొరతను నివారించవలసిందని ఆంధ్ర ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నాను. కేరళలో కాంగ్రెసువారు అనుసరిస్తున్న విధానాలనే, ఇతర రాష్ట్రాలలో కమ్యూనిస్టులు అనుసరించినట్లయితే, దేశపురోభివృద్ధి నుంటుపడుతుంది. అరాచకం ప్రబలతుంది. ఆ రాష్ట్రంలో కాంగ్రెసువారు ముఖ్యమంత్రినీ, కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని అసభ్యంగా తెగనాడుతున్నారు. కేరళ ప్రభుత్వం రాజ్యాంగానికి కట్టుబడి, ప్రణాళికా సంఘం సిఫార్సుల మేరకు భూసంస్కరణలను, తదితర అభివృద్ధి పథకాలను అమలు జరుపుతోంది. ఆ రాష్ట్రంలోని బంజరు భూములను త్వరలోనే భూమిలేని బీదలకు పంచుతారు. కాంగ్రెసుపార్టీ కొన్ని సంవత్సరాలక్రితం కరాచీ మహాసభలో భూసంస్కరణలను అమలు చెయ్యాలని తీర్మానించి, ఇటీవల హైదరాబాదులో జరిగిన సభలో ఆ తీర్మానాన్ని, ప్రజలకు చేసిన వాగ్దానాలను అరేబియా సముద్రంలో కలిపివేసింది. భూసంస్కరణలప్పుడు వారు ఎంత నిజాయితీతో ఉన్నారో ఇది బుజువుచేస్తోంది. కాంగ్రెసువారి పని వేదికలు ఎక్కి ఉపన్యాసాలు దంచడమేకాని, కమ్యూనిస్టు ప్రభుత్వం పనులుచేసి చూపుతోంది."

పోలీసులజోక్యం ఉండదు

"కేరళలో పోలీసులు ప్రజల జీవితంతో జోక్యం కల్పించుకోరు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు పరిరక్షణ విధ్యుక్తధర్మమే వారి కర్తవ్యం ఉంటుంది. ఈ రాష్ట్రంలో కక్షిణ తేకుండా పోయినంతవరకు వారు విజయం కాదు. ఇదంతా కాంగ్రెసువారుచేస్తున్న ఆర్భాటమే, కేరళ ప్రభుత్వం రాజ్యాంగానికి కట్టుబడి, ప్రణాళికా సంఘం సిఫార్సుల మేరకు భూసంస్కరణలను, తదితర అభివృద్ధి పథకాలను అమలు జరుపుతోంది. ఆ రాష్ట్రంలోని బంజరు భూములను త్వరలోనే భూమిలేని బీదలకు పంచుతారు. కాంగ్రెసుపార్టీ కొన్ని సంవత్సరాలక్రితం కరాచీ మహాసభలో భూసంస్కరణలను అమలు చెయ్యాలని తీర్మానించి, ఇటీవల హైదరాబాదులో జరిగిన సభలో ఆ తీర్మానాన్ని, ప్రజలకు చేసిన వాగ్దానాలను అరేబియా సముద్రంలో కలిపివేసింది. భూసంస్కరణలప్పుడు వారు ఎంత నిజాయితీతో ఉన్నారో ఇది బుజువుచేస్తోంది. కాంగ్రెసువారి పని వేదికలు ఎక్కి ఉపన్యాసాలు దంచడమేకాని, కమ్యూనిస్టు ప్రభుత్వం పనులుచేసి చూపుతోంది."

హైదరాబాదు మహాసభలో ఆమోదించిన తీర్మానాన్ని పురస్కరించుకుని, కాంగ్రెసుమంత్రి కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని అక్రమమార్గాలద్వారా కూలద్రోయటం ద్వారా పడగొట్టించినట్లయితే అక్కడ వేరొక ప్రభుత్వం అంటూ పని చెయ్యలేదనీ, అరాచకం ప్రబలటంతప్ప సాధించగల ఫలితమేమీ ఉండదని హెచ్చరిస్తున్నాను. పైగా ఈ రాష్ట్రంలో జరిగే పనులప్రభావం దేశమంతటిపైనా ఉంటుంది."

"కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం స్వల్ప కాలంలోనే ఎన్నో పనులు చేసింది. ఉపాధ్యాయులకు, పోలీసులకు, గ్రామోద్యోగులకు జీతాలు పెంచింది. 79 విద్యాసంస్థలను ప్రారంభించింది. కొద్ది సంవత్సరాలలో రాజ్యాంగంలో నిర్దేశించిఉన్న ప్రకారం 14 సంవత్సరాల వయస్సులోపువారందరికీ ఉచిత విద్యా సౌకర్యాలను లభింపజేయటం జరుగుతుంది."

సభాధ్యక్షుడు తమ ప్రసంగంలో కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రజలకు ఉపయోగకరంగాఉంటే ఆ పనులు చేస్తోందనీ, అందువల్ల ఆప్రభుత్వం తిప్పకుండా బలపడగలదనీ చెప్పారు. కాంగ్రెసు వారి యుక్తులకు మోసపోయి, ప్రధాని శ్రీ నెహ్రూ త్వరపడి కేరళ ప్రభుత్వంపై ఎలాంటి చర్యలు తీసుకోరని తాము ఆశిస్తున్నామనీ, రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ కూడా కేరళ పరిపాలనను మెచ్చుకున్నారనీ ఆయన అన్నారు. (స్వ. వి.)

ప్రణాళికలో కోతలు: శ్రీ గోపాలన్ విమర్శ

విజయవాడ, నవంబరు: విదేశీ సంస్థి వ్యాపారులను, దేశంలోని స్వలాభపరులను సంతృప్తి పరిచేందుకు భారత ప్రభుత్వం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో విపరీతంగా కోతలు పెడుతోందనీ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ఈవేళ పత్రికా రచయితలతో ప్రసంగిస్తూ విమర్శించారు.

"ప్రణాళికద్వారా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించగలమని కాంగ్రెసువారు మాట ఇచ్చారనీ, నిజానికి ఈ ప్రణాళికలో కొన్ని మంచి లక్షణాలు ఉన్నందువల్ల నే అన్ని పక్షాలు దీనిని సమర్థించాయనీ, కాని కేంద్రంలోని కాంగ్రెసు ప్రభుత్వం ఈ మంచి లక్షణాలను లోనికివేస్తోందనీ శ్రీ గోపాలన్ అన్నారు. హైదరాబాదులో జరిగిన అఖిల భారత కాంగ్రెసు మహాసభ ఈ చర్యలను ప్రతిఘటించక, భూసంస్కరణలవంటి అభివృద్ధికర సూచనలనుకూడా బుట్టదాఖలు చేసి ఒక అడుగు నుందుకు వేసిందనీ చెప్పారు.

సామ్రాజ్యవాదులపై, ముఖ

"అంచనాలు మంజూరు చేసిన పనులు జరపడంలేదు"

ఏలూరు కమీషనర్, ఇంజనీర్లపై పురపాలకాధ్యక్షుని ఆరోపణ

(స్వ కీ య వి లే ఖ రి)

గోకారాజులాడు, నవంబరు 1: "పట్టణంలో జరగవలసిన పనులేవీ జరగడంలేదు. పురపాలక సంఘంవారు ఎన్ని అంచనాలు మంజూరుచేసినా, బాక్కసంలో డబ్బున్నా పనుల విషయంలో ప్రతిష్ఠంభన ఏర్పడింది. ప్రస్తుతం పురపాలక సంఘ ఇంజనీరుగాఉన్న కోకా వెంకటేశ్వరరావు పనులు చేయించడంలో శ్రద్ధ వహించడంలేదుకదా, జరిగేవి జరగకుండా ఆటంకాలు కల్పిస్తున్నారు. కమీషనరు మెత్తనివాడవటంవల్ల ఇంజనీరు చేత పనులు చేయించలేకపోతున్నారు. పురపాలక సంఘాధ్యక్షునిగా, పనులు జరగడంకోసం నేను చేయవలసిన ప్రయత్నాలన్నీ చేశానుకాని ఫలితం శూన్యం. కనుక పురపాలక సంఘంవారే ఈ పరిస్థితిని చక్కబరిచేందుకు చర్య చేసికోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను," ఏలూరు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ దామరాజు వెంకట్రావుగారు నిన్న జరిగిన సంఘ సాధారణ సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

1957-58 సంవత్సరపు పరిపాలనా నివేదిక చర్చించే నిమిత్తం సంఘ సమావేశం జరపబడింది. పరిపాలనా నివేదికలో, పట్టణంలో రోడ్లనిర్మాణం విషయానికి దర్పణ పచ్చినప్పుడు, అధ్యక్షులు కల్పించుకుని, పరిపాలనా నివేదికపై జిల్లాకలెక్టరు చేసిన విమర్శలను సంఘం వారి దృష్టికి తీసికొనివచ్చారు. రోడ్ల కోసం పురపాలక సంఘం ఖర్చు చేసే మొత్తం ఎక్కువఅవుతున్నా రోడ్లు తొడుచేయడం, మట్టిరోడ్లకు కంకర వేయడం, కంకరరోడ్లను దుమ్ములేవని రోడ్లక్రింద చేయడం మొదలైనవి ఎంతమాత్రం జరగడంలేదని అన్నారు.

రోడ్లవిషయంలో చేమి, ఈ దరఖాస్తుల్లోని హైస్కూలులో రోడ్లు గదులు నిర్మించడంలోనేమి, చేయవలసిన మంజూరులన్నీ చేసినా పనులు మాత్రం జరగడంలేదు. 64 మెళ్ళరోడ్లు గల పట్టణంలో, నివేదిక కాలంలో కాలువఫరాంగుల రోడ్డుమాత్రం బాగు చేయబడిందని చెప్పుకోవడానికి పురపాలక సంఘం అవసరమైనంతమేరకు ఖర్చు చేసి మొత్తం ఎక్కువఅవుతున్నా రోడ్లు తొడుచేయడం, మట్టిరోడ్లకు కంకర వేయడం, కంకరరోడ్లను దుమ్ములేవని రోడ్లక్రింద చేయడం మొదలైనవి ఎంతమాత్రం జరగడంలేదని అన్నారు.

ఇంజనీరు మాట్లాడుతూ, రామచంద్రరావుపేట రోడ్లవిషయంలో అనేకసారు తాము ఎస్టిమేట్లు సంఘంవారి ఎదుట పెట్టినా అని మంజూరు చేయబడలేదనీ, ఆ రోడ్లను వేయడానికి అవకాశం లేకపోయిందన్నారు.

పనులుజరగడంలేదనిమాకు ఉమ్మడిగా ఆరోపణచేసి దానికన్నా, విప్పవేమెత ఆరోపణచేస్తే దానికి సమాధానం చెప్పగలము. సంఘంవారు మంజూరుచేసిన పనులన్నీ సక్రమంగా చేయనూనే ఉన్నాము ఏవైనా పనులు జరిగియుండకపోతే అలా జరగకపోవడానికి సబబైన కారణాలున్నాయి. పనులు జరగకపోవడం తాము ఉద్దేశపూర్వకంగా ఆటంకాలు పెడుతున్నామని చేసిన ఆరోపణ న్యాయంకాదు" అన్నారు.

అధ్యక్షులు మాట్లాడుతూ, పనులు జరుగుచున్నదీ లేనిదీ, తమకూ సంఘ సభ్యులకూ తెలుసునని, ఈ ఇంజనీరు ఉండగా పనులేవీ జరగవనీ, కమీషనరు కూడా వారిచేత పనిచేయించలేరనీ తమ నిశ్చితాభిప్రాయమనీ, ఈ విషయంలో ఇంజనీరుగారిపై కఠినచర్య తాము ముందు జరపబోయే సంఘసమావేశంలో ప్రతిపాదించనున్నామనీ అన్నారు.

శ్రీ రంగా వెంకటప్పయ్య మాట్లాడుతూ, మాకు ఉమ్మడి ఆరోపణలకన్నా గత 2 సమావేశాలకి కమీషనరు గత 2 సంవత్సరాలలో పురపాలక సంఘం మంజూరుచేసిన పనుల జాబితా, వాటిలో ఏవేవి జరిగినవి, ఏవి జరుగనివి కారణాలతో పూర్తి వివరాలు సభ్యుల ఎదుట పెడితే ఈ విషయంలో పురపాలక సంఘం బాధ్యతగల చర్య తీసికోవడానికి అవకాశముంటుందన్నారు.

శ్రీ భోగరాజు బుచ్చిరామయ్య మాట్లాడుతూ, ఈ రోజులలో ఉద్యోగులు బాధ్యతతో పనులు నెరవేరేలా కనడం మాని వేళారనీ, ఇదివరలో కొందరు కమీషనర్లు ఆవిధంగా బాధ్యతతో పనులు చేయిస్తేచివరకుచీవాటు మిగలడమే ఇందుకు కారణమనీ అన్నారు.

తదుపరి పురపాలక సంఘం శ్రీమతి రంభ సీతారత్నమ్మ సూచించిన ప్రకారం మున్సిపలు ప్రాథమిక పాఠశాలలో చదువుతుంటే బీదవిద్యార్థులకు బట్టలు కొనియిచ్చే నిమిత్తం రు. 2000 మంజూరుచేశారు. పట్టణంలో వీధి దీపములపై అజమాయిషీ చేసే అధికారి మున్సిపల్ రేడియో కూడా నిర్వహించడంవల్ల దీపముల విషయమై తగినశ్రద్ధ చూపడంలేదని ఫిర్యాదులు వస్తూన్నవనీ, అందువల్ల రేడియోపై ప్రత్యేక ఉద్యోగిని నియమించడం యుక్తంగా ఉంటుందనీ తీర్మానించారు. ప్రాథమిక పాఠశాలలో వెంచీలు ఉపకరణాలు చాలా కొరతగా ఉన్నవి కనుక వానిని వెంటనే సరిచేయవలసిందిగా తీర్మానించారు. ఈ పదరంగాలతో సంఘపరిపాలనా నివేదిక ఏకగ్రీవంగా ఆమోదించారు.

రోడ్డు నిర్మాణానికి రు 70 వేలు అప్పు

తెనాలి పురపాలక సంఘానికి మంజూరు

తెనాలి, నవంబరు 4: సత్య శ్రీ రామాయణ ఉద్యానవనంవరకు లోకోరోడ్డుకు సిమెంటు, కంకరచేసే పనిని పూర్తి చేసేందుకుగాను, రాష్ట్రప్రభుత్వం పురపాలక సంఘానికి, 10 శాతంవడ్డీ వాయిదాలమీద తీర్చుకు నేపద్ధతిపై రు 70 వేలు 1958-59 సంవత్సరంలో అప్పు మంజూరుచేసింది. ఈ డబ్బుతో రోడ్డు ప్రక్కన కాలిబాటవేయించి, దీపాలు కూడా ఏర్పాటుచేస్తారు.

లోకోరోడ్డుకు సిమెంటు, కంకర వేయించేపనికి సంబంధించిన తుది అంచనాలు తయారుచేయించటం, కాంట్రాక్టును నిర్ణయించుకోవడం ఇదివరకే జరిగింది కాబట్టి పని వెంటనే ప్రారంభమవుతుంది. ఈ రోడ్డు నిర్మాణంవల్ల ప్రజల ఇబ్బంది తొలగటమేకాక, పట్టణం అందంగా తయారవుతుంది. కొత్తపేట, బాజారుపేట, రామలింగేశ్వరపేట ప్రాంతాలలో ఏడురోడ్లకు తారు వేయించేందుకుగాను రు 56 వేలు ఋణం ఇవ్వవలసిందని కోరగా, స్థానిక సంస్థల అభివృద్ధిఋణాల శాఖాలోంచి రు 40 వేలు మంజూరు చెయ్యాలని ప్రభుత్వం నిశ్చయించిందని తెలిసింది. ఈ రోడ్లన్నీ పట్టణం మధ్యలో వున్నాయి. వీటికి తారు పూయించినట్లయితే, గాలికి ఇళ్లలో దుమ్ముప్రవేశించక, ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగించే అవకాశం తగుతుంది.

పట్టణంలో ఒక ప్రదర్శన మందిరాన్ని నిర్మించవలసిన ఆవశ్యకత మనం గుర్తించి, గాంధీ-ఇర్విన్ ఉద్యానవనంలో దీనిని నెలకొల్పాలని పురపాలకసంఘం లోగడ నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని పురస్కరించుకుని పురపాలక సంఘప్రత్యేకాధికారి శ్రీ పి. నాగభూషణం నాయుడు పథకాన్ని తయారు చేయించారనీ, నగరనిర్మాణశాఖ డైరెక్టరు దీనిని ఆమోదించారనీ తెలిసింది. మందిర నిర్మాణానికి రు 1లక్ష 20 వేలు అప్పు మంజూరు చేయడానికి ప్రభుత్వం ఆమోదించినదట.

ఊరచెరువు ప్రాంతంలో రు 2లక్షల 80 వేలు ఖర్చుతో దుకాణాలు, గిడ్డంగులు నిర్మించేందుకు పథకాలు యన్.ఆర్.ఎ. రామయ్య మద్రాసు కళాశాల తెలుగు శ్రీ ఎ. బి. ఎస్. రామయ్య మద్రాసు కళాశాలల ఆంధ్ర విద్యార్థి విజ్ఞానమండలి అధ్యక్షులుగా ఎన్నికైనారు.

ఇతర కార్యనిర్వాహకులు: ఉపాధ్యక్షులు-కె. లీలావతి (ఎస్. ఐ. ఇ. టి. కళాశాల), ప్రధాన కార్యదర్శి-యం. రామమ్మ (విజేతానంద కళాశాల), మహిళా కార్యదర్శి-యన్. ఇందిర (ఆర్ట్సు కళాశాల), సాహిత్య కార్యదర్శి-శ్రీ టి. త్యాగరాయమూర్తి లలితకళా కార్యదర్శి-శ్రీ పి. రఘుపతి, కోశాధికారి-శ్రీ యం. పద్మకుమార్. పోషకులు-శ్రీ బార్లా వెంకటేశ్వరరావు, 8889 ఇళ్లు, శ్రీకాకుళం జిల్లాలో 7 లక్షల విలువగల 7473 ఇళ్లు కూలిపోయాయి. విశాఖపట్నం జిల్లాలో 41 వేల ఎకరాలకు ముంపు తగిలి అందులో 4055 ఎకరాలు బాగా దెబ్బతిన్నాయి. శ్రీకాకుళంజిల్లాలో 40 వేల ఎకరాలు నీటమునిగి అందులో 5500 ఎకరాలు బాగా దెబ్బతింది. పి. డబ్ల్యు. డి. నిర్మాణాల పునరుద్ధరణకు విశాఖపట్నం జిల్లాలో రు 27 లక్షలు, శ్రీకాకుళం జిల్లాలో 22 లక్షలు ఖర్చు అవుతుంది."

"ఈ పనులకు మళ్ళా వర్షాకాలం వచ్చేలోగా పూర్తిచేయవలసింది. ఇంతవరకు పూర్తిచేయవలసింది. ఇంతవరకు పూర్తిచేయవలసిన పనులు అలక్ష్యం చేయటంవలన తీరుగా ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తూవున్నాయి. ఈ ప్రాంతాలలో వరదలకు నిరోధించాలంటేవిశాఖపట్నం జిల్లాలో రు 10లక్షలు, శ్రీకాకుళం జిల్లాలో మరో రు 10లక్షలు ఖర్చుచేయటం ఎంతైనా అవసరం. రాష్ట్ర వరద నిరోధక మండలి ఈనెల 24తేదీన సమావేశమైనప్పుడు ఈ పథకాలు గూర్చి పరిశీలిస్తారు. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం కూడా రాష్ట్రప్రభుత్వానికి ఇంకా ఎక్కువగా సహాయపడగలదని ఆశిస్తున్నాను."

"ప్రమాద ఉధృతమును బట్టిచూస్తే ప్రాణనష్టం స్వల్పమనే చెప్పకోవచ్చు. మొత్తంమీద విశాఖపట్నం జిల్లాలో 14గురు మరణించారు."

"అక్టోబరు 19 నుండి 21వరకు విశాఖపట్నం, శ్రీకాకుళంజిల్లాలో విడవకుండా రోజుకు 5 అంగుళాల చొప్పున వర్షం కురిసింది. విశాఖపట్నం జిల్లా చోడవరంలో 14.19 అంగుళాలు, శ్రీకాకుళంలో 14.74 అంగుళాల వానకురిసింది. అతివృష్టి ఫలితంగా జిల్లాలోని పనులన్నీ విపరీతంగా పొంగిపొర్లాయి. శారదానదికి వరద వచ్చిన సందర్భంలో 1949 లో కన్న 1½ ఎక్కువగా వుంది, ఇంత ఎక్కువ వరద ఇదివరకు లేదు.

నాగావళికి 1931 లో శ్రీకాకుళం దగ్గర వచ్చిన వరద మట్టంపై 3 అడుగుల పైగా ఈసారి వరద వచ్చింది. శ్రీకాకుళం జిల్లాలో వంశధార, బాహుదా, నాగావళికి, విశాఖపట్నం జిల్లాలో శారద, పెద్దగెడ్డకు అపూర్వమైన వరద తగిలింది. శ్రీకాకుళం రోడ్డు వంతెన దగ్గర నిర్మిస్తున్న రోడ్డు మీద ఆరు అంగుళాల నీరు ప్రవహించింది. పెద్దగా వరదలు వచ్చినందున నీటివనరులకు, ఆనకట్టలకు, చెలమీదిపెర్లకు విపరీతమైన నష్టం సంభవించింది."

"విశాఖపట్నం జిల్లాలో 28 ఆనకట్టల మరమ్మతులకు రు 880 వేలు, 37 కాలవలకు 245 వేలు, 70 నిర్మాణాలశాఖ వారి చెరువుల మరమ్మతులకు 582 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. అంతేగాక అయిదు మైళ్ళ పొడవున 550 వేల రూపాయల విలువగల వరదకట్టలు కొట్టుకుపోయాయి. దీనికితోడు వరదనిరోధక నిర్మాణాలకు రు 10 లక్షలు ఖర్చు చేయవలసి వుంటుంది. ఆ విధంగా విశాఖపట్నం జిల్లాలో 26 లక్షల 57 వేల రూపాయలు ఖర్చు చేయవలసి వుంది."

"శ్రీకాకుళం జిల్లాలో 89 కాలవలకు 284 వేలు, 81 చెరువులకు 647 వేలు, రెండుమైళ్ల పొడవు వరద కట్టకు 300 వేల రూపాయల విలువగల నష్టం సంభవించింది. ఇదిగాక వరద నిరోధక నిర్మాణాల క్రింద మరో పదిలక్షల రూపాయలు ఖర్చు చేయవలసివుంది. విశాఖ జిల్లాలో 12 లక్షలు విలువచేసే

విజయవాడ వాణిజ్యపరిశ్రమల మండలి సమర్పించిన స్వాగతపత్రానికి కేంద్ర రెవెన్యూ, పారవ్యయ శాఖా మంత్రులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి సమాధానమిచ్చారు. ఎడమనుంచి: ముద్ది సుందరమ్, పి. టి. రమణిదేవి, బెజవాడ గోపాలరెడ్డి, బచ్చు వెంకటేశ్వర్లు, వై. రామబ్రహ్మంగారలు.

వరదల నివారణకు 20 లక్షలుఖర్చుఅవసరం

శ్రీకాకుళం విశాఖజిల్లాల పరిస్థితి: మంత్రి అభిప్రాయం

హైదరాబాదు, నవంబరు 3: శ్రీకాకుళం, విశాఖపట్నంజిల్లాల్లో ఇటీవల సంభవించిన వరదలవల్ల ప్రభుత్వానికి నీటివనరులకు, నదుల కట్టలకు కలిగిన నష్టంద్వారా దాదాపు 50 లక్షల రూపాయల నష్టం సంభవించి వుంటుందని నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు చెప్పారు.

శ్రీ నరసింగరావు మూడురోజుల పాటు వరద ప్రాంతాలలో పర్యటించి నిన్న ఇక్కడికి తిరిగివచ్చారు.

పత్రికా ప్రతినిధులతో వరదలవల్ల దెబ్బతిన్న చిన్నా, పెద్దా నీటివనరుల మరమ్మతులపని వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వం వుత్తర్వు చేసినట్లు శ్రీ నరసింగరావు చెప్పారు.

మళ్లా వానాకాలం వచ్చేలోగా పూర్తికావలసిన ఈ నిర్మాణాల విలువ విశాఖపట్నం జిల్లాలో రు. 16.27 లక్షలు, శ్రీకాకుళం జిల్లాలో రు. 11.81 లక్షలు వుంటుంది.

మంత్రి ఇంకా ఇల్లా తెలియజేశారు. "వరదనిరోధక కార్యక్రమాలను అలక్ష్యం చేయటంవలన తరచుగా ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తూవున్నాయి. ఈ ప్రాంతాలలో వరదలను నిరోధించాలంటేవిశాఖపట్నం జిల్లాలో రు 10లక్షలు, శ్రీకాకుళం జిల్లాలో మరో రు 10లక్షలు ఖర్చుచేయటం ఎంతైనా అవసరం. రాష్ట్ర వరద నిరోధక మండలి ఈనెల 24తేదీన సమావేశమైనప్పుడు ఈ పథకాలు గూర్చి పరిశీలిస్తారు. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం కూడా రాష్ట్రప్రభుత్వానికి ఇంకా ఎక్కువగా సహాయపడగలదని ఆశిస్తున్నాను."

"ప్రమాద ఉధృతమును బట్టిచూస్తే ప్రాణనష్టం స్వల్పమనే చెప్పకోవచ్చు. మొత్తంమీద విశాఖపట్నం జిల్లాలో 14గురు మరణించారు."

"అక్టోబరు 19 నుండి 21వరకు విశాఖపట్నం, శ్రీకాకుళంజిల్లాలో విడవకుండా రోజుకు 5 అంగుళాల చొప్పున వర్షం కురిసింది. విశాఖపట్నం జిల్లా చోడవరంలో 14.19 అంగుళాలు, శ్రీకాకుళంలో 14.74 అంగుళాల వానకురిసింది. అతివృష్టి ఫలితంగా జిల్లాలోని పనులన్నీ విపరీతంగా పొంగిపొర్లాయి. శారదానదికి వరద వచ్చిన సందర్భంలో 1949 లో కన్న 1½ ఎక్కువగా వుంది, ఇంత ఎక్కువ వరద ఇదివరకు లేదు.

నాగావళికి 1931 లో శ్రీకాకుళం దగ్గర వచ్చిన వరద మట్టంపై 3 అడుగుల పైగా ఈసారి వరద వచ్చింది. శ్రీకాకుళం జిల్లాలో వంశధార, బాహుదా, నాగావళికి, విశాఖపట్నం జిల్లాలో శారద, పెద్దగెడ్డకు అపూర్వమైన వరద తగిలింది. శ్రీకాకుళం రోడ్డు వంతెన దగ్గర నిర్మిస్తున్న రోడ్డు మీద ఆరు అంగుళాల నీరు ప్రవహించింది. పెద్దగా వరదలు వచ్చినందున నీటివనరులకు, ఆనకట్టలకు, చెలమీదిపెర్లకు విపరీతమైన నష్టం సంభవించింది."

"విశాఖపట్నం జిల్లాలో 28 ఆనకట్టల మరమ్మతులకు రు 880 వేలు, 37 కాలవలకు 245 వేలు, 70 నిర్మాణాలశాఖ వారి చెరువుల మరమ్మతులకు 582 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. అంతేగాక అయిదు మైళ్ళ పొడవున 550 వేల రూపాయల విలువగల వరదకట్టలు కొట్టుకుపోయాయి. దీనికితోడు వరదనిరోధక నిర్మాణాలకు రు10 లక్షలు ఖర్చు చేయవలసి వుంటుంది. ఆ విధంగా విశాఖపట్నం జిల్లాలో 26 లక్షల 57 వేల రూపాయలు ఖర్చు చేయవలసి వుంది."

"శ్రీకాకుళం జిల్లాలో 89 కాలవలకు 284 వేలు, 81 చెరువులకు 647 వేలు, రెండుమైళ్ల పొడవు వరద కట్టకు 300 వేల రూపాయల విలువగల నష్టం సంభవించింది. ఇదిగాక వరద నిరోధక నిర్మాణాల క్రింద మరో పదిలక్షల రూపాయలు ఖర్చు చేయవలసివుంది. విశాఖ జిల్లాలో 12 లక్షలు విలువచేసే

"కాంగ్రెస్‌లో ముఠాలు లేవనడం సాహసం"

ముఖ్యమంత్రి ప్రకటనపై శ్రీ గౌతు లచ్చన్న విమర్శ

బందరు, అక్టోబరు 31: "ప్రస్తుతి కాంగ్రెసుసంఘంలో తమకు వ్యతిరేకులెవరూ లేరని శ్రీ సంజీవరెడ్డి అనుకోవచ్చుకాని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులో ముఠాలు లేవనడం సాహసం అని శ్రీ గౌతు లచ్చన్న ఇటీవల నెలూరులో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వెల్లడించిన అభిప్రాయాన్ని ఖండించారు.

కాంగ్రెసులో విభిన్న కక్షలేర్పడటం అసత్యమైతే, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ శ్రీరాం జూలేలో హైదరాబాదులో మూడురోజులపాటు మకాం పెట్టి, వివిధవర్గాల నాయకులతో సంప్రదింపులు జరుపవలసిన అగత్య మేమిటి? అని శ్రీ లచ్చన్న ప్రశ్నించారు.

లచ్చన్న ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది: "నేటి ఆంధ్రప్రదేశ్‌లో మూడింట రెండువంతులైన పూర్వాంధ్రప్రజలు 1955 ఎన్నికలలో ఐక్య కాంగ్రెసును బలపరిచినారే గాని నేటి సంజీవరెడ్డి కాంగ్రెసును కాదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలోవిశ్వాసమున్న ఏ వ్యక్తిగాని పార్టీగాని ఏ పేరుతో ప్రజలదగ్గర మెజారిటీ వోటు తెచ్చుకున్నారో తిరిగి ప్రజలదగ్గరకు వెళ్ళకుండా ఆపేరు మార్చుకుంటే సరిపోతుందనే వాక్కు సంస్థకుగాని వ్యక్తికిగాని లేదు. ఐక్యకాంగ్రెసు పక్షమునే పేరు మార్చు చేయుచున్నప్పుడే మా అభ్యంతరము తెలుపడమే గాకుండా జాతీయ కాంగ్రెసు పెద్దలకు 'ఇది చాలా తప్పుపని' అని తెలియజేసియున్నాము. ఇంతవరకూ వారి నిర్ణయి మేమీ తెల్పలేదు.

శ్రీ సంజీవరెడ్డి అన్నట్లు, ప్రజాస్వామిక శక్తులన్నీ తన కాంగ్రెసులో సుస్థిరత పొందియున్నాయనే మాట ఆయన నిజముగా నమ్ముచున్నట్లయితే వెంటనే ఆయన ప్రజలదగ్గరనుంచి తన కాంగ్రెసు పేరుతో వోట్లు సంపాదించుకోవడం కనీసధర్మము. ఆ విధముగా వారు చేసే జాతీయాభ్యర్థి సంపాదించుకొని భారతసెక్రటేరియట్ మించిన ఆంధ్ర సెక్రటేరియట్, శ్రీ సంజీవరెడ్డిగారని ఋజువు చేసుకోవలెనని కోరుచున్నాను.

రిజర్వు అడవుల్లో పుల్లరి వసూలు

రాష్ట్రమంతకూ ఒకేరేటు

హైదరాబాదు, నవంబరు 3: రిజర్వు అడవుల్లో పుల్లరి వసూలుకు రాష్ట్రమంతకూ ఒకేరేటును ప్రభుత్వం నిర్ణయించారు.

1959-60 నుండి గేదెలకు రు 1-0-0 ఆవులు ఎద్దులు 0.50 పైసలు, గొర్రె 0.25 పైసలు, ఏనుగుకు రు 5.15 లు, ఒంటె రు 2,60, టింగరాలు తదితర పశువులకు 0.65 పైసలుచొప్పున పుల్లరి వసూలు చేస్తారు.

ఆంధ్ర ప్రాంతంలోని ఏజన్సీలోని కొండజాతులనుండి ఒరంగల్లు, ఖమ్మం, అదిలాబాదు జిల్లాల్లోని కోయలు, కొండరెడ్లనుండి వచ్చే సంవత్సరం నుంచి రిజర్వు అడవుల్లో పశువులను మేపుకున్నందుకు పుల్లరి వసూలు చేయరు.

రాజ్‌భవనం వార్తలు

హైదరాబాదు, నవంబరు 4: సర్వశ్రీ కాంతిలాల్, సి. పరీఖ్, వరజనవిరీలను కలుసుకున్నారు.

భారత రెడ్‌క్రాస్ సికింద్రాబాదు మహిళా కార్యకర్తలు, సేవాసమాజం (కేంద్రం) కార్యదర్శి శ్రీమతి యన్. సి. కృష్ణబాలాలు గవర్నరును, శ్రీమతి హాచార్‌ను చూచారు.

శ్రీమతి హాచార్ నిన్న మహిళా కళాశాలకు వెళ్లారు.

శ్రీ హెచ్. శేషగిరి ఆచారి మృతి

తూర్పుగోదావరి, నవంబరు 2: పరాపల్లి హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ హెచ్. శేషగిరి ఆచారి ఇటీవల హైదరాబాదులో మరణించారు.

శ్రీ శేషగిరి ఆచారి ప్రముఖ సంగీత విద్వాంసుడు. నటకుడుగా కూడా పేరు పొందారు. కొలదికాలంనుంచీ వీరుఅస్వస్థులుగా ఉన్నారు. (స్వ. వి.)

చట్టబద్ధమైన ఖాదీ సంస్థ

(స్వ కీ య వి శే ఖ రి)

వాల్తేరు, నవంబరు 2: చట్టబద్ధమైన ఖాదీసంస్థను ఏర్పాటు చేయాలని, దీనికి అధ్యక్షులుగా వుండేందుకు శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్యను ఆహ్వానించాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

తెలంగాణాకు ప్రత్యేకమైన సంస్థ ఒకటున్నదే గాని ఆంధ్ర ప్రాంతానికి లేదు. పైగా ఆంధ్రప్రాంతంలో ఎక్కువ చరఖాలున్నాయి. దేశంలో కల్లా మేలురకమైన ఖాదీని ఉత్పత్తి చేస్తున్న పేరుకూడా ఉన్నది.

విద్యాప్రమాణాలు: ప్రధానోపాధ్యాయుల చర్చ

గుంటూరు, నవంబరు 1: ఉన్నతి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 30 నుండి నవంబరు 26 వ తేదీ యం. వరసింహారావు అధ్యక్షతన సమావేశమై విద్యాప్రమాణాలు పడిపోవటం, పరీక్షలు, పెద్దల సహకారం, మొదలగు విషయాలు చర్చించారు. ఒక సంఘం ఏర్పాటుచేశారు.

అధ్యక్షులు: శ్రీ డి. వి. రత్నం, ఉపాధ్యక్షులు: శ్రీ కె. రాజబాబయ్య, కార్యదర్శి: శ్రీ వై. విశ్వేశ్వరం. పరీక్షలు గురించి తగు సిఫారుసులు చేయాలని ఈ సంఘం నిశ్చయించారు.

HEWLETT'S MIXTURE
హ్యూలెట్స్ మిక్చర్.
కడుపులోని బాధలు
4, 10 ఔన్సుల సీసాలలో పల్లకుండు కలిసినవి. లేక కలియకపడి లభించును 30 సంవ అనుభవమైనదైనట్టి ప్రియమిత్రుడు బాధరం. తప్పక బాధ తొలంగిస్తుంది. తిన్న తర్వాత యెట్టిభారము యివ్వదు. శరీరమునకు ఉత్తేజాన్నిచ్చి, మాంద్యాన్ని పారద్రోలి, జీర్ణక్రియను బోజనానంతరం చెందకుండు నీటితో సేవించిన కడుపులోని బాధలన్ని పోతాయి.

సి. జే. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు 8

కలాపి
టాల్కం పౌడరు
రెండు కొత్త స్టాయిలలో దొరుకును. వెల రు 2-25
కాడుబోర్డు పెట్టె రు 1-5.
కలాపి ఇండస్ట్రీస్, బాంబే -2.

70 సంవత్సరముల క్రిందటి ప్రసిద్ధిగాంచినది.
అందరు కేమిస్టులవద్దను అంగడాలలోను దొరుకును.
బాల్సోవాలా ఎగ్ మిక్చర్
కడుపు పురుగులు
మాత్రలు.
తులిజ్వరము ఆకస్మికంగా అల్లి జ్వరములకు
Selling Agents: హెర్బర్ట్ సన్సు ప్రైవేట్ లిమిటెడ్
67, ఏ - కింగ్స్‌వే, సికిందరాబాదు (దక్కన్)

ఇప్పుడు నేను హాయిగా ఉన్నాను!

ఈనో కడుపులోని అస్వస్థతకు త్వరగా ఉపశమనము కలిగించును!

మీరు దిగాలుగా, అస్థిరముగా, మరియు తలతిరుగుతూనా అస్వస్థతతో బాధ పడుతున్నా, ఈనోను పెరుగుతు పొంగి ఈనోను త్రాగండి! అది శ్వాసగుణము కలిగించుటం ప్రారంభించి, కడుపులోని అంతరపొరల ఆటంకమును పోగొట్టును. ఒంట్లో వేడిని తగ్గించును తద్వారా ఉత్సాహమును తిరిగి యివ్వగలదు.
సామ్యమైన, త్రాగుటకు బాగుండే ఈనోను మరుక్షణమే అస్వస్థతను పోగొట్టి అందరూ బాగుపడుదురు. త్వరితముగా ఉపశమనము కలిగించుటకు ఒక గ్లాసెడు ఈనోను త్రాగండి!
ఈనో 'ఫ్రూట్ సాల్ట్' నవోత్సాహమును కలిగించును!
'ఈనో' మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు రిజిస్టరు చేయబడిన ట్రేడుమార్కులు
గ్రూప్ లేబొరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

దీపావళికి అద్భుతమైన కానుక!

సరసమైన ధరల్లో సరికొత్త - ఆకర్షణీయమైన నమూనాలు
G.E.C.
6 వాల్వులు: బిసి. 5543-9 డేవ్ బ్యాండ్ AC రూ 475/-
" బిసి. 6542 " AC/DC రూ 485/-
బిసి 5151
5 వాల్వు 3 బ్యాండు
రూ. 295 (నికరం)
బిసి 1155
బ్యాటరీ మోడల్ 4 వాల్వు
రూ. 295

12 నెలల పూచీ గలది, నెలవాయిదాల్లో దొరకును
వైర్‌లెస్ సేల్స్ & సర్వీస్ కంపెనీ
1/11, ఏ. మౌంట్ రోడ్, మద్రాసు-2.
ఫోన్: 86506 తంతి: "RADSALES"
బ్రాంచీలు: * బెజవాడ రోడ్, గాంధీనగర్, విజయవాడ * 28, గవర్నమెంటు హాస్పిటల్ రోడ్, వేలూరు. * టౌన్ రోడ్, (కాలేజి ఎదురు) సేలం
Feenix W 2

Grams: "BRAHMAPODI" Post Box No 3 Phone: 2061

గంటల పంచాంగం

విలంబనామ సం॥ ఆశ్వయుజ బ॥ అష్టమి 1958 నం॥ నవంబరు 5 బుధవారం బ॥ అష్టమి 7-26 అశ్లేష 16-31 శేషర్జ్యం 7-0 కు; వర్జ్యం రా 4-4 ల 5-86 కు.

బ॥ నవమి నవంబరు 6 గురువారం బ॥ నవమి 6-8 దశమి రా 4-18 మఘ 15-89 వర్జ్యం 28-8 ల 24-88 కు.

ఒరలేయని యొసరించిన
కదనపరి యత్రియము తన మనంబున కగు దా
కొరులకు నని పేయబడికి
కళాయణము పరమదర పథముం జెల్లన్
(మహాభారతము)

విలంబనామ సం॥ ఆశ్వయుజ బ॥ అష్టమి

బుధవారం

వరద బీభత్సం

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో ఇటీవల వరదల బీభత్సంవల్ల సంభవించిన నష్టం వివరాలు ఇప్పుడిప్పుడే తెలియవస్తున్నవి. ప్రత్యక్షంగా జలప్రళయంలో చిక్కుబడిన ఉభయ జిల్లాల ప్రజలూ మూడు నాల్గు రోజులపాటు యమయాతనలు అనుభవించవలసి వచ్చిందనీ వార్తలు తెలియజేస్తున్నవి. అక్టోబరు 19 మొదలు 21 వ తేదీవరకూ రెండు జిల్లాలలో జాబావు ముప్పయి దుక్కుల పాన కురవడంతో నాగావళీ, వంశధారా, శారదా మొదలైన పెద్దనదులు, ఇతర చిన్న నదులూ ఒక్కుమ్మడిగా పొంగి గట్లు తెంచుకుని ఊళ్లకుఊళ్లనీ నాశనం చేసినవి; పంట పొలాన్నీ ముంచివేసినవి; అనేకవేల మందులను బలిగొన్నవి. ఒక్క విశాఖపట్నం జిల్లాలోనే జాబావు లక్ష ఎకరాలవంట వరదపాలైందంటే ప్రజలు ఎంత విపరీతంగానష్టపడ్డారో ఊహించవచ్చు. గ్రామాలలో ఎన్ని వేల ఇళ్లు దెబ్బతిన్నవో ఇదమిత్థమని ఇంకా తేలలేదు. పదివేల ఇళ్లు కూలిపోవడమో, కొట్టుకుపోవడమో జరిగిందని వరద ప్రాంతంలో పర్యటిస్తున్న రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు అంటున్నారు గాని, ఒక్క అనకాపల్లి తాలూకాలోనే ఐదువేల ఇళ్లు పూర్తిగా ధ్వంసమైనట్లు స్థానిక ప్రతినిధులు ప్రకటిస్తున్నారు. జననష్టం అట్టే లేదనీ, 20 కి లోపేననీ మంత్రులు అంటున్నప్పటికీ, 500 వరకూ వున్నట్లు కొందరి ప్రకటనలవల్ల తెలుస్తున్నది. ఇది అతిశయోక్తి అవునో కాదో చెప్పలేము. గ్రామాలకు గ్రామాలే తుడిచిపెట్టుకుపోయి నప్పుడు ప్రాణనష్టంకూడా విపరీతంగానే సంభవించి వుండడంలో ఆశ్చర్యంలేదు. నీటి వనరులు దెబ్బతినడంవల్లనే ప్రభుత్వానికి 50 లక్షలవరకూ నష్టం ఏర్పడిందంటే, అనీటి వనరుల క్రింద పండేపంట ఎంతగా దెబ్బతిని వుంటుందో ఊహించవచ్చు.

ఇల్లూ-వాకిలీ, గొడ్డూగోదా పోగొట్టుకున్న ప్రజలకు నత్వరమే సహాయపడడానికి ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల రూపాయలు అత్యల్పమని చెప్పక తప్పదు. సరియైన నష్టం అంచనాలను సేకరించి ప్రభుత్వం అదనపు సహాయం అందజేయవలసి వుంటుంది.

ఏది ఏమైనప్పటికీ, ఇంత ఘోరమైన వరదల ప్రమాదాన్ని ఆ జిల్లా ప్రజలు ఇటీవల ఎన్నడూ ఎదుర్కోలేదు. మంత్రి శ్రీ సరసింగరావుగారు చెప్పినట్లు చిరకాలంగా ఆ రెండు జిల్లాలలో వరద నిరోధక చర్యల పట్ల అశ్రద్ధ వహించినందువల్లనే ఈ ప్రమాదం సంభవించింది.

వరద ప్రాంతంలో పర్యటించిన మంత్రులకు స్థానిక ప్రముఖులు తమకు తక్షణమే శాశ్వతమైన శాశ్వత వరదనిరోధక నదుపాయాల విషయమై విజ్ఞప్తులు అందజేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంవారి కోర్కెలను మన్నించి వ్యయభారాన్ని లెక్క చేయకుండా తగిన నిర్మాణ కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరలో ప్రారంభించవలసి వుంటుంది.

"డాక్టరు ఝివాగో"

బోరిస్ పాస్టర్‌నక్ అనే 68 ఏళ్ల సోవియట్ రచయిత నలభై ఏళ్లనాటి పరిస్థితులను చిలికి 'డాక్టరు ఝివాగో' అనే నవలను సృష్టించాడు. 1957 లో ఆ నవలను రష్యా ప్రభుత్వం ప్రచురించ సమకట్టింది. ఇటలీలో ప్రచురించడానికి మిలాన్‌లోని ఒక ప్రచురణ కర్త ఒక నకలు సంపాదించాడు. ఇంతలో సోవియట్ రచయితల సంఘం, 'డాక్టరు ఝివాగో' ప్రచురణ యోగ్యమైనదికాదని నిర్ణయించింది. అయినా మిలాన్ ప్రచురణ కర్త ఆ నవల అచ్చువేసేశాడు!

బోరిస్ పాస్టర్‌నక్‌కు నోబెల్ బహుమానం ఇవ్వాలని నిర్ణయించారు. మరిముగ్గురు రష్యాశాస్త్రవేత్తలకూ ఇవ్వాలని నిర్ణయించారు. ఆశాస్త్రవేత్తలకు బహుమానం ఇవ్వడం రష్యాకు ఎబ్బెట్టుగాలేదు. బోరిస్ పాస్టర్‌నక్‌కు సాహిత్యంలో బహుమానం ఇవ్వడం యుద్ధ ప్రచారకార్యక్రమంలో భాగమని రష్యా విశ్వాసం.

ఇప్పుడు ప్రతివారికీ ప్రపంచ శాంతి కావాలి. ప్రపంచ శాంతికి కృషిచేశారని చెప్పి లోగడ కొందరికి నోబెల్ బహుమానాలు ఇచ్చారు. రష్యాలోనూ శాంతి బహుమానాలు ఇస్తూ ఉంటారు. బహుమానితులందరూ ప్రపంచశాంతికోసం చేసిన కృషి ప్రపంచానికి తెలియకపోవచ్చు. కానీ రష్యాలో ఓమూల నివసించే పాస్టర్‌నక్ చేసినరచన, శాంతిని ఒకకొలికికి తెచ్చేటంతటిదయింది.

నోబెల్ బహుమానాలు ఇవ్వడంలో ప్రముఖ రాజకీయవాదుల సలహా స్వీకరించరాదనే నియమం ఎక్కడా లేదు. ఎవ్వరినీ సంప్రదించకుండా వ్యక్తులను ఎలా ఎన్నుకుంటారు!

పాస్టర్‌నక్‌కు ఇంతటి దురదృష్టకరమైన అదృష్టం వచ్చిపడుతుందని తెలియదు. నోబెల్ బహుమానం తీసుకొనడానికి దేశం విడిచివెళ్ళడం మృత్యువుతో సమమని పాస్టర్‌నక్ వెల్లడిస్తున్నారు. పాస్టర్‌నక్ యథేచ్ఛగా వెళ్లిపోయి, బూర్జువాస్వర్గాన్ని అనుభవించవచ్చునని సోవియట్ అధికారులు హామీ ఇచ్చినా, పాస్టర్‌నక్ ఆ "మృత్యువు"ను వరించలేదు.

బ్రతికి ఉంటే బలుసాకు తినవచ్చు. ప్రభుత్వాలు ఉన్నాపోయినా, మానవాళి ముఖ్యం. పాస్టర్‌నక్ తన ప్రభుత్వంపట్ల విధేయత ప్రకటించుకున్నాడు! నోబెల్ బహుమానం అతని పంచప్రాణాల్లో ఒకటికాదని బూర్జువా మిత్రులు, బూర్జువా శత్రువులు గమనించడంఉచితం. రాజకీయ ప్రయోజనాలతో సాహిత్యానికి విలువకట్టేవారి మూలాన రచయితలకు ఎంతటి కష్టాలు కలుగుతాయో విశదీకరించే సంఘటన ఇది.

సంప్రదాయాలు వేరైనా ధర్మం ఒకటే

కంచి, పేజావర మఠాధిపతుల ప్రబోధం

మద్రాసు, నవంబరు 8: వివిధ వేదాంత సంప్రదాయాలను అనుసరిస్తున్నవారందరూ భక్తి, ధర్మం ప్రవర్తన అభివృద్ధిచెందడానికి సహకరించాలని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి శంకరాచార్యస్వామి, ఉడిపి పేజావర పీఠాధిపతి శ్రీ విశ్వేశతీర్థ స్వామి విజ్ఞప్తి చేశారు.

కంచి కామకోటి పీఠం అద్వైత సంప్రదాయాన్నీ, పేజావర పీఠం మధ్వ సంప్రదాయాన్నీ ప్రచారం చేసేవి. ఈ ఇద్దరు పీఠాధిపతులూ ప్రసంగించడానికి సంస్కృతి కళాశాలలో గత బుధవారంనాడు సభ ఏర్పాటు అయింది. సభకు చాలామంది వచ్చారు.

శ్రీ విశ్వేశతీర్థస్వామి మొదట ప్రసంగిస్తూ, ఇటువంటిసభ జరగడం మనకు ఎంతో ఆనందం కలిగిస్తున్నదనీ, మఠాధిపతులు ఈ విధంగా సహకరించడం ప్రజలకుకూడా ఎంతో ఉత్సాహం కలిగిస్తుందని తాను విశ్వసిస్తున్నానని అన్నారు.

ధర్మం, భక్తి, అన్నింటికంటే ముఖ్యమైనవని చెప్తూ శ్రీ విశ్వేశతీర్థస్వామి ఇలా అన్నారు: ఒక రాతిముడుతిప్పస్సుచేసి, తినను ఏ ఆయుధంగానీ ఏ హుటంగానీ సంపదరాదని వరం సంపాదించాడు. ఆ వరబలంచేత ప్రజలను పీడించసాగాడు. అప్పుడు భగవానుడు హరిహరఅవతారం దాల్చి ఆ రాక్షసుని శిక్షించాడు. అనగా భగవానుడు 'శివ-విష్ణు' అవతారం దాల్చవలసి వచ్చినది. అంతిమాత్రంతో అది రెండు వ్యక్తిత్వాల అవతరణ కాదు. దేవుడు ఒకటేనని ప్రబోధించే అవతారం. ఏ సంప్రదాయంవారు అనుసరించినా ధర్మం అభివృద్ధిచెందదు. అన్ని సంప్రదాయాలవారూ సహకరించాలి. అందరూ కలసి ఆ ధర్మాన్ని రక్షింపజేయాలి. ప్రస్తుతం ధర్మం అరణ్యపర్వంలో వున్నది- ధర్మరాజులాగా అజ్ఞాతంలో ఉన్నది. అరణ్యంలో ధర్మరాజును అనేకులు మహామహులు కలుస్తూఉండేవారు. అనగా ధార్మికులు కలుసుకునే అవకాశమైనా ఉండేది. కానీ ప్రస్తుతం ధర్మం అజ్ఞాతవాసంలో పడింది. మనమే ఉద్యోగపర్వాన్ని తరిగుకు పూనుకోవాలి. ధర్మప్రతిష్ఠాపనకు మనం కలసి ఉద్యమించాలి."

"కంచి కామకోటి పీఠాధిపతులు విశాలహృదయులుగలవారు. ధర్మవిదులు. భారతీయ సంప్రదాయమే సంపూర్ణ తత్త్వాన్ని ఓర్చునది. వివిధ సంప్రదాయాల ప్రచారం, భారతీయ తత్త్వానికి విరుద్ధంకాదు. సహనం మన మూల తత్త్వంతో మిళితమైవున్నది. అటువంటి భారతీయతత్త్వం ఎరిగిన మహనీయులు శ్రీ కామకోటి పీఠాధిపతులు. వారి పూనిక ఉంటే సంప్రదాయాతీతంగా ధర్మప్రతిష్ఠాపనోద్యమం సుసాధ్యమవుతుంది."

"దేవునికి వేయిచేతులు, వేయితలలు ఉన్నవని అంటారు. కానీ దేవునికి వేయి హృదయాలు ఉన్నవని ఎక్కడా నిర్వచించలేదు. ద్వైతఅద్వైతవిశిష్టాద్వైతాలు భగవానుని సుఖాలకు మూర్తిమే. సత్యం మాత్రం ఒక్కటే. వేద హృదయం నుంచే ఈవివిధ సంప్రదాయాలు లభ్యమైనాయి. అనగా హృదయం ఒక్కటే. కాబట్టి వివిధసంప్రదాయాల వారందరూ ధర్మాచరణ ద్వారా భక్తిద్వారా ఆ హృదయాన్నే ఆశ్రయించుకొనడం కష్టం కాదు."

ధర్మస్వరూపం

తరువాత కంచి కామకోటి పీఠాధిపతి ప్రసంగిస్తూ ఇలా అన్నారు: మధ్వపీఠ ఆచార్యులు ఇంతసేపు ముందు ప్రసంగించారు. వారిపీఠం ఉడిపిలో వున్నది. ఉడిపికి అసలుపేరు ఉడుపతీశ్వరం. అక్కడ ఉడుపతీశ్వర లేక చంద్రమౌళీశ్వర ఆలయం వున్నది. శ్రీ మధ్వాచార్యులు అక్కడ కృష్ణవిగ్రహాన్ని కూడా ప్రతిష్ఠించారు. ద్వైతమతం అనగా భక్తి ప్రాముఖ్యమైన మధ్వ మతాన్ని ప్రచారం చేయడానికి ఉడుపతీశ్వరంలో శ్రీ మధ్వాచార్యులు ఎనిమిది మఠాలను నెలకొల్పారు. ఈ మఠాధిపతులు చంద్రమౌళీశ్వరుని కూడా పూజిస్తూవుంటారు. ఎనిమిది మఠాలు వంతులవారీగా ఈపూజ చేస్తారు. తమవంతు పూజలు కాగానే సంచారానికి బయలుదేరి ప్రచారం చేస్తూ ఉండడం ఆచారం."

"శ్రీ విశ్వేశతీర్థస్వామి హిందువులందరూ కలసి ధర్మనిర్వహణ చేయాలని ప్రబోధించుతున్నారు. ఉపనిషత్తులనుంచీ కుమ్మరించగానే అవన్నీ పిటపిటాడాన అని దొరుకు పోతాయి. అట్లాకాకుండా ఒకకేంద్రాన్ని ఆశ్రయించుకుని హిందువులందరూ ధార్మిక జీవనాన్ని గడపాలని ఈ మధ్వ స్వామి ప్రబోధిస్తున్నారు. మనం ఏ సంప్రదాయం వారమయినా వాలుగు వేదాలను ఆరు శాస్త్రాలను ఆశ్రయించుకుని జీవితాలను పాగిస్తున్నవారమే. సాంఖ్యంలో నిరీశ్వర సాంఖ్యం అనే శాఖ ఉంది—నిరీశ్వర సాంఖ్యులు దేవుడు లేడంటారు. న్యాయశాస్త్రం జీవాత్మ వేరు, పరమాత్మ వేరు. మీమాంసకులు భక్తికి ధర్మానికీ ప్రాముఖ్యం ఇవ్వకుండా, కర్మలు ముఖ్యమన్నారు. ఈ విధంగా వివిధ సంప్రదాయాలు ఏర్పడి, ఒకరికొకరు విమర్శించుకొన సాగారు. కానీ సంప్రదాయం నెలకొల్పిన ఆ ప్రముఖులను సంఘం గౌరవిస్తూనే ఉన్నది. ఆదిశంకరులు, వివిధ సంప్రదాయాలలో ఉత్తమూతరణ సాధ్యములైన అంశాలను స్వీకరించారు. వారు వారికి ఈ సంప్రదాయాలన్నీ సంఘాన్ని చీల్చడానికి ఉద్దేశించినవి కావు. ఎవరి అభిరుచిని బట్టి వారు ఆయా సంప్రదాయాలను అనుసరించడం మాత్రమే మనుజసంమూలతత్త్వాన్ని విస్మరించరాదు."

"ధర్మనిర్వహణకు మనపూర్వులు అనేక సంస్థలను నెలకొల్పారు. ధర్మం మూలం. దాని నాధారంచేసుకుని భక్తి జాతులు ఉద్భవిస్తాయి. దక్షిణప్రాంతంలోని సంప్రదాయాలలో ద్వైత, అద్వైత, విశిష్టాద్వైత, శైవ సిద్ధాంతాలు ముఖ్యమైనవి. ఈ సిద్ధాంతాలకు చెందిన నేను, పేజావర మఠాధిపతి, కలవగలిగాము. ధర్మప్రచారంకోసం మాకో కలవడానికి అవకాశం మఠాధిపతి, సుధుర జ్ఞానసంబంధ మఠాధిపతి ఆమోదించారు. అనగా వాలుగు సంప్రదాయాల వారమూ సహకరించడానికి అవకాశం ఏర్పడింది. ఈ వాలుగు మఠాల సంయుక్త ఆధ్వర్యంక్రింద, ధర్మప్రచారం నిమిత్తం కొంత వాఙ్మయం వెలువరించ నిర్ణయించాము. యీ పనిలో, మద్రాసులో వున్న హిందూ ధర్మప్రచారసభ తోడ్పడుతుంది. ధర్మం ఉంటే భక్తి ఉంటుంది. భగవానుడు ఈ ఉద్యమానికి తోడ్పడుతారనే నా ఆశ."

ప్రభుత్వానికి విజ్ఞప్తి

శ్రీ యస్. సచ్చిదానందంపిళ్లై ఇలా ప్రసంగించారు: "అధర్మం వ్యాప్తమవుతున్నకాలంలో ఇద్దరు మఠాధిపతులు ఇక్కడి ఇల్లూకలసి ధర్మరక్షణోద్యమానికి పూనుకొనడం ఆనందం కలిగిస్తున్నది. యుగాలుగడిచినా, కాలాలు మారినా భారతదేశం తన అధ్యాత్మిక వాసనలను కోల్పోలేదు. మహా ఆచార్యులు ఉద్భవించి ధర్మప్రబోధం చేస్తూనే ఉన్నారు. మన తప్పిదాలను ఎత్తిచూపుతూనే ఉన్నారు. పూర్వపు గురువుల విద్యాపద్ధతి శ్రేష్ఠమయినదని పాశ్చాత్యులు, మన విజ్ఞానులుకూడా నేటికీ గుర్తెరిగినట్లు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పాట్నాలో చేసిన ప్రసంగము, మైలాపూరు అర్చకుడు శ్రీ మాణియార్ చేసిన ప్రసంగమూ నిరూపిస్తున్నాయి. ప్రభుత్వం ఈ మూడనలను గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

శ్రీ కె. బాలసుబ్రహ్మణ్య అయ్యర్ వందన సమర్పణ చేశారు.

చటోపాధ్యాయకు విసా నిరాకరణ

ఉన్నత స్థాయిలో పరిశీలన జరుగుతున్నదట

మద్రాస్, నవంబరు 8: హఠాత్తుగా తనకు విసా పొడిగింపు నిరాకరించి సింగపూరు ప్రభుత్వం పంపివేయటం గూర్చి ప్రభుత్వాలు ఉన్నతి స్థాయిలో పరిశీలన జరుగుతున్నట్లు పార్లమెంటు సభ్యుడు శ్రీ హరీంద్రనాథ్ చటోపాధ్యాయ చెప్పారు.

"ఇది వ్యక్తిగత విషయంకాదు. పన్ను నిషేధించటం భారత జాతి నే అవమానించటం" అని శ్రీ చటోపాధ్యాయ సింగపూర్ లో మూడువారాల పర్యటనకా వంతిరం నిన్న రాత్రి ఇక్కడికి తిరిగి వచ్చారు.

"సింగపూర్ లో భారతదేశం గూర్చి అజ్ఞానం చాలావుంది. అక్కడి భారతదేశంగూర్చిన పుస్తకాలే లభ్యంకావు" అని అన్నారు.

సింగపూర్ ప్రభుత్వ చర్య

సింగపూర్, నవంబరు 8: ప్రఖ్యాతి కవి గాయకుడు అయిన శ్రీ హరీంద్రనాథ్ చటోపాధ్యాయ ఈ పాయంకాలం ఇక్కడినుంచి ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానంలో మద్రాసు వెళ్ళారు. ఈ వేళలోగా ఆయన సింగపూర్ విడిచిపోవాలని సింగపూర్ ప్రభుత్వం ఉత్తర్వు చేసినది.

విమానాశ్రయంలో పలువురు ప్రముఖులు శ్రీ చటోపాధ్యాయకు విడ్కోలు ఇచ్చారు. వారిలో సింగపూర్ ప్రభుత్వ సమాచారశాఖ డైరెక్టరు శ్రీ జి. జి. థామ్సన్, భారతీయ లలితకళా సంఘాధ్యక్షుడు శ్రీ సి. ఆర్. దళేశ్వరరాజ్, భారత హైకమిషనర్ రెండవ కార్యదర్శి శ్రీ పి. హెచ్. దేశాయ్ ఉన్నారు.

శ్రీ చటోపాధ్యాయ మాలంగా సింగపూర్ "భద్రతకు భంగం కలుగుతుం"దని అభిప్రాయపడిన కారణం చేత ఆయన విసా పొడిగించడానికి సింగపూర్ ప్రభుత్వం నిరాకరించినది అంటుచేత ఆయన మలయా దర్శించే సంకల్పం విరమించుకొనవలసి వచ్చినది.

తన వ్యవహారం గురించి స్థానికాధికారులతో చర్చించగలనని భారత అసిస్టెంటు కమిషనర్ శ్రీ ఎ. కె. ధార్ హామీ ఇచ్చారని శ్రీ చటోపాధ్యాయ విలేకరులతో చెప్పారు.

ఇక్కడ సైనిక నియంత్రృత్వం రాదు

గాంధీజీ చూపిన మార్గమే కారణమని నెహ్రూ వెల్లడి

బరోడా, నవంబర్ 8: సైనిక నియంత్రృత్వమనేది అయిన యిటీవలి పాకిస్తాన్ సంఘటనలు దుర్భేద్యకాలనీ, కాటిని ఎవరూ హర్షించటానికి గానీ, అనుమోదించేందుకుగానీ వీలేదనీ, రెండు లక్షల జనసమూహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ తెలియజేశారు.

అయితే అలాంటి పరిణామాల నుంచి భారతదేశం గుణపాఠం నేర్చుకోవలసి ఉన్నదనీ అలాంటి విషయాల్లో చిక్కుకోకుండా గూడా జాగ్రత్త వహించవలసి ఉన్నదనీ ప్రధాని అన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో నూ, ఆ తరువాత గూడా మనము జరిపిన కృషినిబట్టే, యీ సైనిక నియంత్రృత్వం యిక్కడ సంభవిస్తుందనుకోను' అని శ్రీ నెహ్రూ తెలిపారు. స్వాతంత్ర్యోద్యమం మనకు అద్భుతమైన జనవత్సల్యాలను ప్రతిపాదించిందంటూ, గాంధీజీ చూపిన మార్గాన్ని అనుసరించటానికి యింకా ప్రయత్నిస్తున్నందువల్ల మనకు అలాటి విపత్తు కలగటానికి అవకాశం లేదన్నారు.

'గిందటి రెండుమూడు వారాల్లో పాకిస్తాన్‌లో ఎలాంటి సంఘటనలు జరిగింది మీరు చూచేశారు. పాకిస్తాన్‌ను విమర్శించేందుకు కాకుగానీ, మీకుగానీ ఏ విధమైన హక్కూ లేదు. అది వారి దేశం. తనకు సరిఅయినదని తోచినదాన్ని వారు ఆచరించాలి. పాకిస్తాన్‌కు స్వాతంత్ర్యం లభించి 11 సంవత్సరాలైనప్పటికీగూడా, యింకా వారు సరిగా నిలద్రొక్కుకోలేదన్న విషయాన్ని మీరిప్పుడు గమనించారు' అని ప్రధాని చెప్పారు.

విస్తుట యీ ఉభయ దేశాలను పోల్చి చూపుతూ, భారతదేశం బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించిందనీ, రెండుభాగ్యదేశ వ్యాప్తంగా ఎన్నికలు జరిపిందనీ మీకు కలుగజేశారు.

పాకిస్తాన్ సంఘటనలాంటివి యిక్కడ జరగటం అసంభవమనీ, మనము బాలా పటిష్ఠంగాను, దృఢంగాను ఉన్నామనీ ప్రధాని తెలిపారు.

ఈ సైనిక నియంత్రృత్వం యిక్కడ సంభవిస్తుందనటానికి అవకాశం లేకపోయినా అనౌచిత్య, కులమత విద్వేషాలు, ప్రాంతీయ వివాదాలు మనపనికి అడ్డంకులు కల్పిస్తున్నాయనీ, వీటి విషయంలో మనము జాగ్రత్త వహించవలసి ఉన్నదనీ శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

బౌద్ధయుగ చరిత్ర పరిశోధనలు జరగాలి

డాక్టరు రామకృష్ణరావు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 2: భారతదేశంలో బౌద్ధయుగం చరిత్ర గురించి ఇంకా యెక్కువ పరిశోధనలు జరపవలసినదిగానూ, విదేశాలకు, ముఖ్యంగా టిబెట్, చైనాలకు రవాణా అయిన బౌద్ధసాహిత్యంలో కనీసం కొంతయినా తిరిగి భారతదేశానికి లభించేటట్లు కృషి చేయవలసినదిగానూ పండితులకు శేరళ గవర్నరు డాక్టరు బూర్గుల రామకృష్ణరావు విజ్ఞప్తి చేశారు.

జాగార్లుపుడు వ్రాసిన "వజ్రచ్ఛేదిక సూత్రమునకు" శ్రీ వి. పరిపంజిల్ వ్రాసిన తెలుగు అనువాద గ్రంథాన్ని శేరళ గవర్నరుకు రచయిత అంకితమిచ్చారు. ఆ సభలో డాక్టరు రామకృష్ణరావు ఇంకా యిట్లా చెప్పారు: "భారతదేశ చరిత్రలో బౌద్ధయుగం మహోజ్వలమైనది. ఆధ్యాత్మిక చింతనలో మాత్రమేగాక, విజ్ఞానిక సాంకేతిక రంగాలలోగూడా భారతదేశం ఆ కాలంలో చాలా అభ్యున్నతిని సాధించింది. ఈ భారతీయ విజ్ఞానంలోంచి బౌద్ధసాహిత్యంలో ఉన్నది. బౌద్ధం ఇతరదేశాలకు వ్యాపించటంలో ఆ విజ్ఞానం కూడా వ్యాపించింది. ఇక ఇప్పుడు ఆ చరిత్రను పరిశోధించి విలువైనదంతా మన దేశానికి ఆ చరిత్రను తీసుకురావడం అవసరం."

"బౌద్ధం ఇతరదేశాలలో బాగా వ్యాపించినమాట నిజమేకానీ, భారతదేశంలో బౌద్ధం అంతరించినదనే వాదనను నేను అంగీకరించను. ఈ వాదు భారతదేశంలో బౌద్ధం అంతా ఎక్కువగా కనిపించకపోయినా దాని ప్రధానసూత్రాలను ప్రజలు ఆకళింపు చేసుకున్నారు. భారతీయ సంస్కృతిలో అదొక ప్రధానాంశం అయినది." సభకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

గోధుమలలో కల్తీ

ఇద్దరికి శిక్షలు

న్యూఢిల్లీ, నవంబరు 2: పిండిచేసేందుకు రక్షణశాఖ పంపించిన గోధుమలలో కల్తీకలిపిన నేరానికి ఉత్తరప్రదేశ్ లోని పిండిమిల్లుల యజమానులు ఇద్దరికీ, ఇంకా ఇద్దరికీ ఆరు నెలలనుంచి రెండు సంవత్సరాల శిక్షలనూ గా 200 నుంచి రు 2,000 దాకా జరిమానాలనూ విధించారు. దేశీయాంగశాఖలోని ప్రత్యేక పోలీసు అధికారి ఈ నేరాన్ని దర్యాప్తు చేశారు.

సంగీత శాస్త్రాధ్యయనాన్ని మానుకొనడం తప్పు

విద్వాంసుల సదస్సులో డాక్టర్ కేస్కర్ హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 8: భారతదేశంలో రెండుమూడు శతాబ్దాలుగా, శాస్త్రాధ్యయనము, సంగీతకళ, దాని ప్రయోజనాలు పరస్పరము విడాకు లిచ్చుకొన్నట్లు యీ రెంటికీ బొత్తిగా పొత్తులేకుండాపోయింది. సంగీతంలోని ఆ సమ్మోహశక్తి నానాటికీ దిగనాసిల్లిపోతున్నది. చాలామంది విద్వాంసులు, సంగీతకళా సిద్ధాంతాలను ప్రతిపాదించే గ్రంథాలను, శాస్త్రాలను అధ్యయనం చేయటం మానుకొన్నారు.

అట్లా శాస్త్రాధ్యయనానికి వ్యక్తి చెప్పటం పెద్ద తప్పు అని నేను అనుకొంటున్నాను. అని కేంద్ర సమాచారశాఖ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ తెలియజేశారు.

"రాగానికి కావలసిన హంగులు" అనే అంశంపై ఏర్పాటైన ఒక సంగీత సదస్సుకు ప్రారంభోత్సవం జరుపుతూ కేంద్రమంత్రి పై విధంగా విమర్శించారు. హిందూస్థానీ, కర్నాటక బాణీలకు చెందిన ప్రముఖ విద్వాంసులు యిందులో పాల్గొన్నారు.

ఆకాశవాణి సంగీత సమ్మేళన సందర్భంలో ఏర్పాటైన యీ సదస్సుకు కాశూర్ కైదేవ్ సింగ్, స్వామి ప్రజ్ఞానంద, డాక్టర్ ప్రేమలతాశర్మ, పండిత రతన్‌జాంకర్, శ్రీ వి. రామజీవశాస్త్రి, శ్రీ టి. వి. జయరామ అయ్యర్, శ్రీ కారడ్ కరంజి, శ్రీ డి. జి. వ్యాస్‌లు వచ్చారు.

సంగీత విద్వాంసులు సంగీతశాస్త్రాన్ని అవగాహన చేసుకోవలసిన అవశ్యకతను నొక్కి చెప్పుతూ డా॥ కేస్కర్ యింకా యీ విధంగా తెలియజేశారు:

'సంగీతశాస్త్రాన్ని తుంగాంగా అధ్యయనంచక పోవటానికి, దేశపరిస్థితులు కారణమై ఉండవచ్చు. ఈ అధ్యయనం లోపించటంవల్ల, సంగీతం అడ్డదిడ్డంగా తయారుకావటానికి విలువ ఏర్పడింది. దురదృష్టవశాత్తు, అనేకమంది సంగీత విద్వాంసులు, గ్రంథాధ్యయనం పట్టి చిత్త అనీ, పొధ్ధ ఒక్కటే సుతారమైనదనీ భావిస్తున్నారు.

'సాధన ఒక్కటే చాలుననటం ఒప్పుకోను'

ఈ అభిప్రాయాన్ని నేను ఒప్పుకోను. కచేరీ చేయటానికి సంగీతకళ ఎట్లా అభివృద్ధి చెందిందీ తెలుసుకోవలసిన శాస్త్రం పోలెడంత ఉంది. నేటి విద్వాంసులకు యీ శాస్త్ర విజ్ఞానం లేకపోవటం విచారకరము.

కర్నాటక సంగీతంలో యీ లోపం అంతగాలేదు

అందులో గూడా వ్యత్యాసంఉంది. కర్నాటక సంగీతంలో యీ లోపం అంతగాలేదు. కర్నాటక బాణీ అవిచ్ఛిన్నంగా వస్తున్నది. దీనికి గూడా కళపరిస్థితులే కారణమై ఉండవచ్చు. ఉత్తరాదిన మాత్రం పరిస్థితి వేరుగా ఉంది.

వాగ్గేయకారులు చిరస్మరణీయులు

సంగీత విద్వాంసులకి చిక్కని కంఠము తదితర హంగులు ఉండటం నిజంగా భగవద్విప్రసాదమే. కాని అవి ఆటేకాలం నిలిచేవికావు. చిరంతరమైన భగవద్విప్రసాదం వాగేయ కారులకు లభించారికే లభిస్తుంది. యూరోపియన్ సంగీతంలో సహా ప్రపంచంలోని సమస్త సంగీత బాణీల చరిత్రలో కచేరీలు చేసే నొప్పు సంగీత విద్వాంసులకంటె గూడా వాగ్గేయకారులే చిరస్మరణీయులుగా ఉన్నారు.

సంగీతము నిత్యనూతనము

సంగీతము పరిణామాత్మకమైనది. వాక్కునుంచి పలలపేదే తిరగరానికి మారిపోతున్నది. కాబట్టి సంగీతం యొక్క శాశ్వతత్వాన్ని పరిరక్షించటానికి ఏదైనా కృషి చేయాలి. సంగీతం యొక్క అవిచ్ఛిన్నత కలకాలం నిలిచేటట్లు చేయటానికి శాస్త్ర విజ్ఞానము, సంగీతచరిత్ర అత్యావశ్యకము.

రాగలక్షణము

ఆకాశవాణి ప్రధాన సంగీత కార్యక్రమ నిర్వాహకుడు కాశూర్ కైదేవ్ సింగ్, 'రాగలక్షణం' పై చదివిన వ్యాసంలో, 'రాగము' తదితర సాంకేతిక పదాల నిర్వచనాలను పేర్కొన్నారు. 'రాగ' శబ్దానికి 'రంజ్' లేక 'రాజ్' అనేవి మూలమని పేర్కొన్నారు. అంటే రంజింప జేయటము, ప్రకాశమానత్వము అని యీ మాటలకు అర్థము.

ప్రతి రాగమూగూడా ఒక్కొక్క విధంగా రసవిస్ఫూర్తిని కలుగజేస్తుంది.

న్యూఢిల్లీ, నవంబరు 2: 1956 నాటి కంపెనీలచట్టంక్రింద, ఉత్తరాదిలో యీ సంవత్సరం జూలైనుంచి సెప్టెంబర్ వరకు రు 54 లంపెనీలు-4 ప్రభుత్వసంస్థలు 50 పెర్సెంటు సంస్థలు- నమోదు అయినట్లు ఒక ప్రకటన జరిగింది.

ఈ ఉత్తరదేశంలో పంజాబ్, హిమాచల ప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలున్నాయి.

లేఖలు

సహకారసంఘాలు ఎరువుల పంపిణీ

ఆర్యా, సహకార సంఘాలద్వారా రసాయనిక ఎరువులు గతి పంపక విధానం మనం ఆలోచించి అధికాహారోత్పత్తికి తోడ్పడు లేకపోగా పంపకాలలో జరిగే సంధిలోపాలవలన వుత్తరోత్తరా అభివృద్ధిచెంది ప్రజాసమస్యలకు తోడ్పడగల మనకున్న ఆ సంస్థలయందు ప్రజలకు మమ్మకం తగ్గుతున్నది. కొన్నిచోట్ల పట్టణకార సంస్థలు అసలు శేవేలేవు. ఎట్టకేలకు కొన్ని ఎరువుల వ్యాపారం చేయుచే లేదు. వ్యాపారంచేసే సంస్థ మేరైనాయుంచే అదనులో రైతులు అన్ని పనులు వదిలి బండ్లు కట్టుకొని, 40 50 మైళ్ళ వరకు ఎంతో ప్రయాసతో వెళ్లితే సకాలానికి మరుసాలే ఆ సంస్థలో మాయమైపుంటుంది! అంత దూరం యెంతో ప్రయాసతో వెళ్ళిన రైతులు విధిలేక చివరకు ఆ పట్టుకు వెళ్లిన సొమ్ముతో కేటీటి బజారున బస్తారు 50-మొదలు 60 వరకు పెచ్చించి కొని ఆ రాగల అర్థాంశ్ని పనులతో నే తిరిగి వచ్చి భూమికి తోడు వినియోగించ దలచినట్లుగా ఆ అర్థాంశం సరుకు నే వినియోగించుచ

"సహకార సేద్యంవల్ల లాభమేమో తేల్చాలి"

రైతుల్ని బలవంత పెట్టరాదని వ్యవసాయమంత్రి హెచ్చరిక

హైదరాబాదు, నవంబరు 8:— "సహకార సేద్యం తనకు లాభదాయకమన్న నమ్మకం కలిగితేనే రైతు, అందులో చేరతాడు. కాబట్టి, ముందు ప్రయోగాత్మకంగా ఇటువంటి సేద్యాన్ని సాగించి, దాంట్లో లాభాలేమిటో తేల్చాలి; ఆ తరువాతనే సహకార సేద్యాన్ని గురించి రైతాంగంలో ప్రచారం చేయాలి." అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, ఇవాళ సహకారవాదుల సమావేశములో చెప్పారు.

"సహకారసేద్యంవల్ల కలిగే ప్రయోజన మేమిటో నచ్చచెప్పకుండా, ఈ సేద్యపు విధానంలో చేరమని బలవంతపెడితే రైతులు తప్పకుండా ప్రతిఘటిస్తారు; సహకార సేద్యం జయప్రదం కావాలంటే, బలవంతం పనికిరాదు. ఇందులో చేరడమన్నది రైతుల అభీష్టానికి వదలాలి" అని శ్రీ తిమ్మారెడ్డి హెచ్చరించారు.

"వ్యయపాయం లాభసాటిగా చేసి రైతు ఎక్కువగా పండిస్తాడు; అధికోత్పత్తిని ప్రోత్సహించడానికి ఇంతకన్నా ఉత్తమమైన మార్గం ఇంకొకటి లేదు; పంటల ధరలకు, వ్యవసాయ ఖర్చులకు ఏదో కొంత సంబంధం వుండాలి."

"ఆహార ధాన్యాల ధరలు పెరగరాకుండా, దేశంలో కొన్ని రాయితీలు కల్పించి అందోళనను లేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇటువంటి అందోళన, వారు పట్టణాలలో చేయగలగ వచ్చునేమో కాని, పల్లెలలో వారి ఆటలు సాగవు; అక్కడ పరిస్థితి భిన్నంగా వుంటుంది."

శ్రీ తిమ్మారెడ్డి ఇంకా ఇల్లా అన్నారు:"రైతుకు శ్రమకుతగ్గ ప్రతిఫలం సమంగా లభించాలి. తమ సమస్యలను అధికారులు పూర్తిగా గ్రహించుకోలేదనే భావం రైతుల్లో వుంది. వ్యవసాయ సమస్యలపై నిర్ణయానికి వచ్చేముందు అధికారులు రైతుసమస్యలను క్షుణ్ణంగా ఆకళింపు చేసుకోవటం అవసరం. రైతులకు కావలసిన సౌకర్యాలు ఇచ్చి ఉత్పత్తి పరమైనధరలు ఇప్పిస్తే వారు అధికోత్పత్తి ఒక్కటే కాకుండా కృషి చేస్తారు."

"దేశంలో ప్రస్తుతం వుండుకున్న పరిస్థితులలో సహకారసేద్యం ఆదరణ పాత్రం కాదు. అయితే ప్రభుత్వం తను భూములను భూమిలేని రైతులకు ఇచ్చి; వ్యవసాయ సౌకర్యాలుకల్పించి సహకార విధానమును ప్రోత్సహించవచ్చును. సహకార సంఘాలద్వారా రైతులకు కావలసిన వ్యవసాయ సాధనములను సరఫరాచేయాలి. ఉత్పత్తి విక్రయంలో రైతులకు సహాయపడేందుకు పెద్దఎత్తు సహకార విక్రయ సంఘాలను ఏర్పాటుచేయాలి."

సభకు సహకార కేంద్రబ్యాంకు అధ్యక్షుడు శ్రీ వి. అచ్యుతరెడ్డి అధ్యక్షత వహించారు.

సరస్వతీ మహల్ గ్రంథాలయం

200 వ్రాత ప్రతుల ముద్రణకు ఏర్పాట్లు

మద్రాస్, నవంబరు 8: తంజావూరులోని సరస్వతీమహల్ గ్రంథాలయంలో వున్న అపూర్వవ్రాత ప్రతుల ప్రత్యేక పరిశీలన జరుగుతోందని తత్ఫలితంగా రెండువందల ప్రతులను ప్రచురణకు ఎంచటం జరిగిందని ఆరోగ్య మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అక్టోబరు 30 తేదిన శాసనసభలో చెప్పారు.

1949 దలిమిలా వీనినుండి వివిధ భాషల్లోన 81 ప్రతుల సంపుటీకరణ ముద్రణపూర్తి అయిందని కూడా తెలియజేశారు.

నిరాయుధీకరణ

(1 వ పేజీ తరువాయి)

ఆలెన్‌సోబుల్ అన్నారు.

"నిరాయుధీకరణ సమస్యపై రాజకీయ సంఘంలోని సభ్యులంతా ఏకగ్రీవాభిప్రాయానికి రావడం ఇదే ప్రథమం అన్నారు సోవియట్ ప్రతినిధి శ్రీ కొరిన్.

తాము ప్రతిపాదించిన తీర్మానంలో నిరాయుధీకరణ సంఘం వేరు వేరు సంఘాలను వేయరాదనే లేదనీ, సమితి నిబంధనలకు లోబడి ఇలాంటి సంఘాలను వేసే అధికారం ఉన్నదనీ శ్రీ ఆర్థర్ లాల్ తెలిపారు.

రాజకీయ సంఘం ఆమోదించిన భారతి, యుగోస్లావ్ తీర్మానాన్ని సమితి సర్వసభ్యత్వ సమావేశం ఆమోదించవలసియుంది.

నిరాయుధీకరణకు సంబంధించిన నిర్ణయాలను ప్రతిపాదనలను, పథకాలను 81 రాష్ట్రాల నిరాయుధీకరణ సంఘం ప్రత్యేకతనిచ్చి, సమితి సర్వసభ్య సమావేశానికి అందజేయవలసి ఉంది.

శ్రీ వెంకటాచలంచెట్టి మృతికి సంతాపం

మద్రాస్, నవంబరు 8: శ్రీ సామి వెంకటాచలం మృతికి సంతాప సూచకంగా మద్రాస్ విధానమండలి ఇవ్వాళ ఒక నిమిషం మౌనప్రార్థన చేశారు. డాక్టరు పి. వి. చరియన్ అధ్యక్షత వహించారు.

కార్యక్రమం ప్రారంభం కాకపూర్వం అధ్యక్షుడు శ్రీ సామి వెంకటాచలం చెట్టి మరణమునుగూర్చి ప్రస్తావించి శ్రీ చెట్టి 1923 నుండి 1929 వరకు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా వున్నారన్నారు.

శాసనసభ సంతాపం

శాసనసభ ఇవ్వాళ శ్రీ సామి వెంకటాచలం చెట్టి మరణమునకు సంతాపం తెలుపుతూ ఒకతీర్మానం చేశారు.

సభ కూడగానే సభాపతి శ్రీ చెట్టి మరణవార్తను సభకు తెలియజేశారు. సభ్యులు కీర్తిశేషుని గౌరవార్థం నిలబడి ఒక నిమిషం మౌనప్రార్థన చేశారు.

శ్రీ చెట్టి అంత్యక్రియలు

నిన్న సాయంత్రం దివంగతులైన శ్రీ సామి వెంకటాచలం చెట్టి అంత్యక్రియలు ఇవ్వాళ ఉదయం 11-30 లకు జరిగాయి.

మరణవార్త తెలియగానే ఉదయం నుండి అనేకమంది వచ్చి చూచి వెళ్ళారు. అందులో సర్వశ్రీ పి. వెంకటరమణరావు, ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నార్, న్యా॥ ఎ. ఎస్. పి. అయ్యర్, మేయర్ తారాచరియన్, ఆంధ్ర వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ వి. ఎం లెనుమనారీ చెట్టి, జపులి పరక సంఘాధ్యక్షుడు శ్రీ అహమ్మద్ సేఠ్, కమిషనర్ శ్రీ బాలసుందరం, కె. వెంకటస్వామి నాయుడు, జమాల్ మహమ్మద్, జె. వి. సోమయాజులు, పి. సూర్యనారాయణ వున్నారు.

క్వెమాయ్‌పై చైనా కాల్పులు

యుద్ధ విమానాల నిరంతర సంచారం

తైపే(ఫార్మోజా),నవంబరు 3: పీపుల్స్ చైనా సైన్యాలు ఈ వేళ 25 నిమిషాలసేపు పెద్దఎత్తున క్యోమింటాంగుచైనా అధీనంలోని క్వేమాయ్ దీవులపై శతఘ్ని కాల్పులు జరిపినవి.

దానితో ఫార్మోజా జలసంధి ప్రాంతంలో ప్రశాంతత భగ్నమైనది.

చైనా శతఘ్నికాల్పులు మధ్యాహ్నం ప్రారంభమైనవి. క్వేమాయ్ తీరం చేరుకొననున్న క్యోమింటాంగు నౌకాదళాన్ని తరిమివేయడం ఈ కాల్పుల లక్ష్యమేమో తెలియదు. ఏమైనా కాల్పులు ప్రారంభమైన సమయంలో మాత్రం క్వేమాయ్ సముద్రతీరంలో నౌకలు ఏమీలేవని క్యోమింటాంగు రక్షణశాఖ ప్రతినిధి చెప్పారు. 25నిమిషాలతరువాత క్యోమింటాంగు శతఘ్నిదళాలు ఎదురు కాల్పులు జరపడంతో చైనా కాల్పులు తగ్గినవని, మరి 45నిమిషాలతరువాత చేదరుగా సాగినవని ఆయన చెప్పారు.

చేసినసంఖ్యలలో ఉండే తేడీలలో క్వేమాయ్‌కి సరఫరాలు అందజేసే క్యోమింటాంగ్ నౌకలపై శతఘ్ని కాల్పులు జరపగలమని చైనావారు అక్టోబరు 20వ తేదిని ప్రకటించారు.

నిన్న పెద్ద క్యోమింటాంగు నౌకాదళం క్వేమాయ్‌కి సరఫరాలు అందజేసినది.

ఫార్మోజా జలసంధి ప్రాంతంలో చైనా సైనిక సంచలనం అధికంగా ఉన్నదట. చైనా 'ఎమ్. ఐ. జి.' సైటర్ విమాన దళాలు రోజుకు 50 పర్యాయాలకు పైగా జలసంధి ప్రాంతంమీదుగా పోతున్నవట.

నిన్న ఉదయం మట్సూకు దక్షిణంగా 24 చైనా యుద్ధవిమానాలు కనుపించినవి.

క్వేమాయ్‌దీవులకు ఎదురుగా ఉన్న చైనా సముద్రతీర ప్రాంతంలో కోటలు నిర్మిస్తున్నారట.

చైనా శతఘ్నిదళాలు ఈ వేళ మధ్యాహ్నం నుంచి సాయంకాలం వరకు క్వేమాయ్ దీవులపై 86,481 షెల్స్ ప్రయోగించినవి.

పర్యవేక్షణ కేంద్రాల స్థాపన

(1 వ పేజీ తరువాయి)

రికా కోరుతున్నది. అయితే భద్రతి కాపాడడానికి కట్టుదిట్టమైన చర్యలు జరిపినప్పుడు మాత్రమే ఇది సాధ్యం.

"తగు పర్యవేక్షణ వ్యవస్థ రూపొందించి నెలకొల్పితే అది పనిచేయగలదు. ఆ విషయంలో నాకు సందేహం లేదు. ఇతరులు కనుగొనగలరని తెలుసుకొన్నప్పుడు ఏకకాలమైనా రహస్యంగా అణ్వస్త్రపరీక్షలు సాగించడానికి సాహసించడానికి వీలు లేదు."

వ్రతనిధుల చర్చలు

అమెరికా, బ్రిటన్, రష్యాల ప్రతినిధులు ఈ వేళ సమావేశమైనారు. ప్రాక్పశ్చిమ దేశాలు పేర్కొనగా ప్రతిపాదించిన చర్చనీయాంశాల పట్టికలను గురించి వారు చర్చించారు. అంగీకారం కుదరలేదు.

క్రిందటి శుక్రవారం జరిగిన మొదటి సమావేశంలో "వంటి శాశ్వతంగా అణ్వస్త్ర పరీక్షలు నిషేధించడానికి" సోవియట్ యూనియన్ ప్రతిపాదించిన ఒడంబడిక ముసాయిదాపైనూడా చర్చలు జరిగినవని అధికారికత్వాన్ని ప్రకటించారు. ఇది ప్రతినిధులు రెండవసమావేశం. ఈ వేళ చర్చలు రెండుగంటలసేపు జరిగినవి. బ్రిటిష్ ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ డేవిడ్ ఆర్. స్నుబీ గోర్ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశానికి శ్రీ ఆర్. స్నుబీ గోర్, అమెరికా ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ జేమ్స్ వాడ్స్‌వర్త్ కలసుకొని ఇష్టాగోష్ఠి సమావేశంలో చర్చలు జరిగినట్టు తెలుస్తున్నది. చర్చనీయాంశాల నిర్ణయం విషయంలో రష్యాతో జరిగే వాదోపవాదాలకు సన్నద్ధం కావడానికి వారు ఈ సమావేశాలు జరిపినట్లు తెలుస్తున్నది.

తాము ప్రతిపాదించిన ముసాయిదానే మొదట చర్చించాలని సోవియెట్ ప్రతినిధివర్గం కోరుతున్నారు. అంతర్జాతీయ పర్యవేక్షణ వ్యవస్థ విధానాలు గురించి చర్చించాలని బ్రిటన్, అమెరికాల ప్రతినిధులు కోరుతున్నారు.

మరుసటి సమావేశం రేపుఅపరాహ్నం జరుగుతుందని శ్రీ వాడ్స్‌వర్త్ విలేఖరులతో చెప్పారు.

సఫలమయ్యే సూచన

లండన్, నవంబరు 8: జినీవాచర్చలు సఫలమయ్యే సూచనలు ఉన్నవని బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ ఈ వేళ కామన్సుసభలో చెప్పారు.

జినీవా చర్చలలో విదేశాంగ మంత్రులు పాల్గొనవలసిన అవసరం ఏర్పడితే [illegible] సంసిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు.

జినీవాలో చర్చలు రహస్యంగా సాగించడానికి నిర్ణయం జరిగినది. ప్రాక్పశ్చిమదేశాల నిపుణుల సమావేశం విషయంలోకూడా ఇదేపద్ధతి అవలంబించారు. అది నిపుణుల చర్చలు సఫలం కావడానికి చాలా తోడ్పడినదని శ్రీ లాయిడ్ అన్నారు.

850 తులాల గంజా స్వాధీనం

వీరవనం గ్రామంలో పోలీసుల దాడి

పొన్నూరు, నవంబరు 2: సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యం. వెంకట్రావు తమ సిబ్బందితో వీరవనం గ్రామంలోని ఒక ఇంటిపై దాడిచేసి 850 తులాల గంజా వశపర్చుకొన్నారు. ఈ సందర్భంలో 7 గురిని అరెస్టు చేశారు. ఒకరివద్ద రు 988 రొక్కం వశపర్చుకొన్నారు. (స్వ. వి.)

ప్రపంచంలో శాశ్వత శాంతికి ఏకైక మార్గం

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉద్బోధ

పారిస్, నవంబరు 8: 'ఈ వాడు మనలోమనకు ఎన్నో విభేదాలున్నమాట నిజమే. అయినా ఏనాటికో ఒకనాటికి అంతా ఒకటి కాకతప్పదు. ఆ శుభదినం చూసే అదృష్టం ఈ తరం వారికి లేకపోవచ్చు.' అని విశ్వరాజ్య సమితి సాంస్కృతిక సంఘ మహాసభల అధ్యక్షుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు.

డాక్టర్ రాధాకృష్ణన్ ఇవ్వాళ ఇక్కడ సాంస్కృతిక సంఘం ప్రధాన కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం జరిపారు. ఆ సందర్భంలో ఇట్లా ప్రసంగించారు: "రాజకీయ పరివర్తనలనూ, పాటిలో అంతరతిమె వున్న పూవులనూ, భావాలనూ లోతుగా పరిశీలిస్తే ఒకవిధమైన సాంఘిక సైతన్యం, అన్యోన్య సహాయ సహకారాలకోసం మా సవ పడుతోటి చేస్తున్న ఒక కొత్త ప్రయత్నం గోచరిస్తుంది. ప్రపంచం అసహనాలతో ఛిన్నాభిన్నం అయిపోయింది. రెండవ ప్రపంచయుద్ధం ముగిసేసరికి ప్రజలు కనివిని ఎరుగనంతగా, ఊహించనివా ఊహించనంతగా విధ్వంస సాధనాలు వృద్ధి అయాయి. శాంతి అనేది మన అందరికీ జీవన్మరణ సమస్య అయింది. శాంతిని పాటించటానికి ఒకేఒక మార్గం వుంది. సత్యం, సచ్ఛీలం, అవగాహన, అనురాగం అనే నిత్యమైన విలువలను గుర్తించి, వాటిని పాటించటమే ఆ మార్గం. ముప్పు ముంచుకు వచ్చేటట్లు వుండవచ్చు. కాని అది ఇంకా కొంచెం దూరంగా భవిష్యత్తులోవుంది. మనలో మానవత్వం పెల్లుబికి నిలబడితే దానిని పూర్తిగా నివారించవచ్చు. ప్రపంచ ఘటనలకు ప్రతిగా మానవుడు నిస్సహాయుడనే కువాదాన్ని మనం పరాస్తం చేయాలి. మానవుని వాతావరణం చేయ భయపెట్టే శక్తులకంటే మానవుడు ఉన్నతుడు. మనం దృఢంగా వ్యవహరిస్తే అంతు వ్యాధినివారిని అవసరమైన ఉన్మాదాన్ని పతిరించవచ్చు. అది వదిలిపోతుంది.

పోట్లాటలూ, తగవులూ, తిక్కాబిక్కాలవేతిలూ, కక్షాకార్పణ్యాలూ ఒక పోట సమావేశం కావటం, పదవిన్యాసమాహంలో తల మునకలై పోయున్న ప్రపంచానికి, ఇంకా అంతా కోల్పోవలేదని మానవకోటి భవితవ్యాన్ని గురించి ఆశ్చర్యపడిన ఊహలుకలబారిన, వాగ్వికితం, అనవసర సమావేశి, పరోక్షవాదాంకోసం, నత్యి స్వాతంత్ర్యాల కోసం పోరాడే నరవాదులు ఇంకా వున్నారని జ్ఞప్తి కలియిస్తుంది. ఎటు చూసినా ఆగ్రహ అభిద్రతల మయంగా కనిపించే ఈ సమయంలో, దుష్టశక్తులూ, బలవంతుల పరిపాలనలూ, మానవుల ఉన్మాదమూ వీటిదే పైచేయిగా కనిపిస్తున్న ఈ సమయంలో మానవులలో మానవత్వం, తరుణ, నిగర్వత్వం, పశ్చాత్తాపం, అవగాహన అవసరమని మనసంస్థ ప్రబోధించుకొంది. ఇది చాలా విశేషం. మనం ధర్మం, సత్యం, అనురాగం ఈ మూడింటికీ కట్టుబడి వుండాలి. శాశ్వత శాంతికి అంతర్జాతీయ అవగాహన అవసరం. ఆ అవగాహనకు అంతర్జాతీయ సహకారమే మార్గం.

యువకులు సిద్ధాంతాలను బాగా అవగాహన చేసుకోవాలి

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ సూచన

బరోడా, నవంబరు 8: యువజన కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్ సిద్ధాంతాలను అధ్యయనం చేసి అవగాహన చేసుకోవటం చాలా ముఖ్యమని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ అన్నారు.

రాజకీయ రంగంలో ఇంతవరకూ కాంగ్రెస్ ఎదురు లేకుండా వున్నదనీ, ఇప్పుడిప్పుడు కొత్త రాజకీయ ధోరణులు రంగంలోకి వస్తున్నాయనీ, కమ్యూనిస్టు, కమ్యూనలిస్టు (కులమతవర) మొదలైన ఈ ధోరణులను ప్రతిఘటించటానికి కాంగ్రెసువారు సంసిద్ధులై వుండాలనీ శ్రీ ధేబర్ యువజన కాంగ్రెస్ సమ్మేళనంలో ఉపన్యసిస్తూ అన్నారు.

ఈధోరణులను ప్రతిఘటించటమంటే అది ఆశించు ఆదర్శాల సంబంధమైన సంఘర్షణే కాని, వ్యక్తులమధ్య సంఘర్షణ కాదని ఆయన తెలియజేశారు. యువజన కాంగ్రెస్ వారు సిద్ధాంతాల అధ్యయనంలో కమ్యూనిస్టు పార్టీవారు దూసే శిరోదానకులను దూపాలని శ్రీ ధేబర్ అన్నారు. యువజన కాంగ్రెసు రాజకీయ సంస్థలను అనుకరించరాదనీ సమస్యల ప్రమేయం మీద పోరాడనీ కాంగ్రెస్ సంస్థలోని నాయకులలాగా చరిరాదనీ కూడా శ్రీ ధేబర్ వారికి సలహా ఇచ్చారు. సిద్ధాంతాలు, కార్యక్రమం, దానిని ఆచరణలో పెట్టే పద్ధతులు, వ్యక్తులకు తీర్చేగు ఇవ్వటం- ఈ నాలుగే యువకులు చేయవలసిన ముఖ్యమైన పనులని ఆయన అన్నారు. వీటిలో చివరి రెండు మరీ ముఖ్యమైనవనీ అని లేకపోతే ఎంతటి ఉత్తమ సిద్ధాంతాలూ, కార్యక్రమమూ కూడా ఆచరణలోకి రావనీ ఆయన వక్కాణించారు.

'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కార్మిక వివాదం

సుప్రీంకోర్టు తాత్కాలిక ఉత్తరువు

న్యూఢిల్లీ, నవంబరు 3: కరువుభత్యంతో పాటు 15 శాతాలు వేతనం 1956-57 సంవత్సరానికి బోనసుగా కార్మికులకు ఇవ్వవలసినదిగా 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక పాలకవర్గాన్ని ఆదేశించిన మధ్యకాలిక పారిశ్రామిక వివాదాల ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును అమలు జరపకుండా సుప్రీంకోర్టు తాత్కాలిక ఉత్తరువులు ఇచ్చింది. పత్రిక పాలకవర్గం దేశం ఉపసంఘాలు గుడి పరిష్కారం అయ్యేదాకా, తీర్పును అమలు జరపవలసిందేనని తీర్పు ఇచ్చిన తాత్కాలిక ఉత్తరువులో ఉన్నది.

ప్రపంచశాంతికి గాంధీ మార్గమే శరణ్యం

ఇందూరులో నెహ్రూ ప్రసంగం: దేశంసమస్యలనుగూర్చి వివరణ

ఇందూరు, నవంబరు 3: అణ్వస్త్రాల భయంలో ఉద్భ్రాంతిము, ఉత్పత్తి తము అయిపోతున్న ఈ ప్రపంచానికి మహాత్మా గాంధీ చూపించిన శాంతి సహనానుభూతుల మార్గం తప్ప వేరే మోక్షమార్గం లేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ స్పష్టం చేశారు.

"ఈ మార్గాన్ని అనుసరించడం కష్టమే అయినా అంతకన్నా మార్గం లేదు. ఇవ్వాళ కాదనుకున్నా, రేపైనా, ఈ మార్గాన్ని ప్రపంచం అనుసరించక తప్పదు. కాదంటే, హైడ్రోజన్ బాంబుల పేలుళ్లతో సైనికనాశనం అయిపోతుంది" అన్నారు.

శ్రీ నెహ్రూ ఈ సభలో 100 నిమిషాలకు పైగా మాట్లాడారు. దేశం సమస్యలనుగూర్చి ప్రధానంగా మాట్లాడినా, దిజాగ్రత్తగా అంతర్జాతీయ వ్యవహారాలనుగురించి గూడా ఆయన ఇందులో స్పృశించారు. ఆయన ఇల్లా అన్నారు:

"ప్రపంచంలో ఇప్పుడు పెద్దరాజ్యాలన్నీ ఒకరంటే ఒకరు అనుమానం పెట్టుకొని, భయం పెట్టుకొని కొట్టుకుపోతున్నాయి. ఈ రాజ్యాల హృదయాలలో కత్తుల రుళుంరుళులు, పిడిబాకుల తిళిత్తిళలు దాగుడుమూతలు ఆడుతూవుంటాయి. పరిస్థితి ఇట్లావున్నప్పుడు సమస్యలు పరిష్కారం కావడానికి సమితిలో తీర్మానాలు చేసినంతమాత్రం చేత జరిగేపని ఏమీవుండదు.

"అగ్రరాజ్యాలన్నవి ఆయుధాలను, మందుగుండు సామగ్రులను ఊరికేపొగుచేసుకుంటూ ఉన్నంతమాత్రంచేత గూడా యీ సమస్యలు పరిష్కారం కావు. ఆటంబాంబులు తయారుచేస్తూ కూర్చుంటే దారివిశిదం కాదు. ఈఆటంబాంబులు ప్రపంచాన్ని రక్షిస్తాయా? రక్షించవు. అధికవినాశనానికి దారి తీస్తాయి.

"అందువల్లనే యీ ప్రపంచానికి మహాత్మా గాంధి చెప్పినదారికన్నా, వేరేదారిలేదని నేను అంటున్నాను. ఇతరులను మంచిచేసుకొని మనవైపుకు త్రిప్పుకోవాలి. యుద్ధాలకు దిగకుండా, అన్ని సమస్యలనుపరిష్కరించుకోవాలి. [illegible] చూడా సాన్నిహిత్యంగా భావించి [illegible] చూడాలి.

"[illegible] మార్గాన్ని మనం అనుసరిస్తామ్ము,అందుకే ప్రపంచం మనల్ని మన్నిస్తోంది. అసలు మనం స్వాతంత్ర్యాన్నే అట్లా పొందించుకున్నాము. ఇప్పుడు ఆమార్గాలనే అనుసరిస్తూ, దేశంయొక్క అభివృద్ధికోసం కృషి చేస్తున్నాము. మనల్ని మనం సంభాళించుకుంటూ, ఇతరులకు అఖిల మానవులకోసమైనా సేవ జెయ్యాలని మనం పెట్టుకున్నాము.

"మనం అంతా కలిసి పని చేసేగాని దేశం అభివృద్ధిచెందదు. ఐదేళ్ల పథకాలలో ముందు ఆర్థికవిప్లవం, తర్వాత రాజకీయ విప్లవాలు వచ్చాయి. మనదేశంలో ముందు రాజకీయ విప్లవం కొనసాగి, తర్వాత ఆర్థికవిప్లవం కొనసాగుతోంది. ఇందువల్ల మనం కొన్ని కష్టాలను పడవలసివస్తోంది.

"మనం ధనవంతులం కాదు గనుక, వున్నదానితోనే,పనిఎట్లా గైనా చేసుకుపోతూ వుండవలసిన పరిస్థితి వుంది గనుక, అందుకు వీలుగా ప్రణాళికలు వేసుకుంటున్నాము. దేశం ప్రస్తుతావసరాలనుగూడా అట్లా అలేపెట్టి, అభివృద్ధికి ముఖ్యావసరాలైన ఉక్కుకర్మాగారాలను, మొదలైనవాటిని కట్టుకుంటున్నాము. ఇన్ని చేసున్నా ఇతర దేశాలనుంచిగూడా సహాయం గ్రహించవలసి వస్తోంది. అయితే, ఒక్క విదేశీసహాయంతో పెట్టుకు కూర్చుంటే దేశం పాడైరాగు. అంగువల దేశంలో అంతా గట్టిగా పనిచేసి, సంపత్తును సృష్టించుకోవాలి. పరిశ్రమలలోను, పంటభూములలోను గూడా ఉత్పత్తిని పెంచాలి. అప్పుడే మనం అభివృద్ధి చెందుతాము."

జనసంఘం వాలంటీర్ల ప్రదర్శన

ఇందూర్, నవంబరు 3: భారతి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇవాళ ఇక్కడ దిగి విమానాశ్రయం నుంచి రెసిడెన్సీ భవనానికి కారులో వెడుతుండగా దాదాపు 200 మంది జనసంఘం వాలంటీర్లు తిమపారి బెండాలు పుచ్చుకుని ప్రదర్శనచేశారు. "నెహ్రూ-నూస్ ఒడంబడిక రద్దుకావాలి" అని, "ధరలు తగ్గించాలని", "ఉద్యోగాలు, ఆహారం" ఇవ్వాలని నినాదాలుచేశారు.

నెహ్రూకారు నెమ్మదిగా వెళుతుండటంచేత, ప్రదర్శకులు, ఈ నినాదాలుగల కరపత్రాలను, కొన్ని పూదండలను నెహ్రూ కారులోకి విసిరేయగలిగారు.

కార్మిక కార్యకర్తల శిక్షా కళాశాల

ఇందూరు, నవంబరు 3: ప్రపంచంలో ఇప్పుడు అణుయుగ విప్లవం ప్రారంభం అయిందని, దాన్ని అందుకునేందుకు వీలుగా, భారతదేశంలో వాళ్ళుగూడా పారిశ్రామిక రంగంలో త్వరితగతిని పురోగమించవలసి వున్నదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు ఇచ్చట కార్మిక కార్యకర్తల శిక్షా కళాశాలను ప్రారంభిస్తూ హెచ్చరించారు.

దేశంలో సమ్మెలు, తాళం బిగింపులు, హర్తాళ్లు, ముదలైన వాటికి రోజులు గతించాయని, అందుకు కారణం దేశం పారిశ్రామిక యుగంలో ప్రవేశించడమేనని ఆయన అన్నారు.

"ముందు మనం పారిశ్రామిక విప్లవాన్ని పూర్తిచేసుకోవాలి. ఆతర్వాత అణుయుగ విప్లవానికి సిద్ధంకావాలి. ఐరోపాలో పారిశ్రామిక విప్లవం 100-ఏళ్లక్రిందటే పూర్తిఅయిపోయింది. ఆ దేశాలు అప్పుడే అణుయుగంలో ప్రవేశించాయి. మనంగూడా అందులో ప్రవేశించాలంటే, త్వరితగతిని, పారిశ్రామిక విప్లవాన్ని పూర్తిచేసుకోవలసి వుంది అని" చెప్పారు.

పరిశ్రమలలో కార్మికులు, యజమానులతో తమకువచ్చే తగాదాలను సమ్మెలకు దిగకుండా పరిష్కరించుకోవాలని ప్రధానమంత్రి ఈ సందర్భంలో సూచించారు. కార్మికులు బలమైన సంఘాలను నిర్మించుకోవాలని వాటి ద్వారానే వారిస్థితి బాగుపడుతుందని అయితే ఈ సంఘాలు సరిగా పనిచేస్తూ నూహక్కులకు, మజ్దూర్ లకుమధ్య వున్న తేడాను తొలగించడానికి కృషి చెయ్యాలని అన్నారు.

శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు ఇక్కడికి వాలుమైళ్ళ దూరంలోని ఖజానీలో పేదవాళ్ళకు కట్టించే ఇళ్ళకు రెండింటికి ప్రారంభోత్సవం జరిపారు.

ఖజానీలో మొత్తం 7100 పేద సంటుంబాలకు ఒకవాడ కట్టిస్తున్నారు. వాడవైశాల్యం 450 ఎకరాలు వుంటుంది. వాడకు శ్రీ నెహ్రూ పేరు పెడతారు.

"పిల్లలసంక్షేమ నిధికి ఇవ్వండి"

శ్రీ నెహ్రూ ఛలోక్తి

[illegible] జరిగిన మూడవ అఖిలభారత విమానాల పోటీలలో, రాత్రిపూట విమానాలను దించే పోటీలలో హిమాచల్ ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నరు రాజాసాహెబ్ భిద్రీ గెలుచుకున్నారు. 100 ప్రధాని శ్రీ నెహ్రూ ఆయనకు దక్కకుండా చేశారు.

వివిధ పోటీలలో గెలిచినవారికి ప్రధాని శ్రీ నెహ్రూ బహుమతులను పంచిపెడూ రాజాసాహెబ్‌కు ట్రోఫీ మాత్రమేఇచ్చి వందరూపాయలచెక్కు ఉన్న కవరును తనజేబులో పెట్టుకున్నారు. కొంచెం సేపయినతరువాత జేబులోంచి ఆ కవరునుతీసి రాజాసాహెబ్ వంకచూచి నవ్వుతూ మధ్యభారత్ ఫ్లయింగ్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ భవర్ సింగ్ భండారీకి ఆ కవరును శ్రీ నెహ్రూ ఇచ్చారు. ఇచ్చి "పిల్లల సంక్షేమనిధికి "ఈ డబ్బును చేర్చండి" అన్నారు శ్రీ నెహ్రూ.

విమానయానం పోటీ ఆటలు

నెగ్గినవారికి నెహ్రూచే బహుమతుల ప్రదానం

ఇందూరు, నవంబరు 3: "ఇది జెట్ యుగం. ఇందులో ఆకాశయానం అత్యావసర మౌతోంది. అందువల్ల దాన్ని అంతా ప్రోత్సహించాలి. విజ్ఞానశాస్త్రాభివృద్ధివల్ల పుతిలకి నూవుంటే త్వరలోనే అణుశక్తితో నడిచే విమానాలుగూడా తయారయ్యేట్లు కన్పిస్తోంది" అని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అఖిలభారత విమానయాన పోటీలలో నెగ్గినవారికి బహుమానాలు పంచిపెడుతూ అన్నారు.

ఈపోటీ ఇక్కడ కొన్నిరోజులుగా జరుగుతోంది. నేటి సాయంత్రంతో ముగింపుకు వచ్చింది. మధ్యభారత్ ఫ్లయింగ్ క్లబ్బువారు, అఖిలభారత ఏరోక్లబ్బువారి సహకారంతో ఈ పోటీలను ఏర్పాటుచేశారు. దేశంలోని వివిధ ఫ్లయింగ్ క్లబ్బులతాలూకు వైమానికులు తమవిమానాలతో వీటిల్లో పాల్గొన్నారు. దాదాపు 50 వేల మంది ప్రేక్షకులు ఈ పోటీలను దర్శించారు.

ఈ పోటీలలో నెగ్గినవారికి బహుమతులను ప్రసాదిస్తూ, శ్రీ నెహ్రూ, దేశంలో ప్రతిభావారికి, కనీసం నైపుణ్యంలోనన్నా శిక్షణ ఇవ్వాలని మాచించారు. అప్పుడు వారికి ఆకాశం పోవడంఅంటే ఏమిటో తెలియడమేగాక, గాలిపటికికూడా పోతుందని చెప్పారు.

తిరువనంతపురం, నవంబరు 3: కేరళ పరిశ్రమలమంత్రి శ్రీ కె. ఎ. గోపాలన్ పరోక్షపన్ను విధానం మంత్రిసమావేశంలో చర్చ జరిగింది. కమ్యూనిస్టుపార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ అధికారం చేపట్టిన కేరళ మంత్రులలో ఆయన అనుభవం గలవారు.

భారత్‌లో అమెరికా పెట్టుబడులకు కృషి

ప్రత్యేకసంస్థ ఏర్పాటుపై చర్చలు

కలకత్తా, నవంబరు 3: భారత ప్రభుత్వ, వ్యాపార రంగాలలో అమెరికా పెట్టుబడులకు కృషి చేసేందుకు ఒక పెట్టుబడి సేకరణమండలిని ఏర్పాటు చేసే విషయమై భారత ప్రభుత్వం, అమెరికా సాంకేతిక సహకార సంస్థల ముఖ్య సంప్రదింపులు జరుగుతున్నాయని ఈ సంస్థ డైరెక్టరు హోవార్డ్ హాట్జక్ తెలిపారు. భారతదేశంలో ఏ రంగానికి అనే ప్రసక్తి లేకుండా పెటుబడులను సేకరించడమే ఈసంఘం ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

భారతదేశంలో ఇప్పటికన్నా అధికంగా ఫ్యాక్టరీలు నెలకొనగలవనే తమ విశ్వాసమన్నారు. ఈ సంస్థ నిధులను నిర్దేశించినవాటికి ఖర్చు చేయడంలో భారతదేశం ఎంతో ఖచ్చితంగా వ్యవహరిస్తో

క్రీడారంగం

లాక్, లేకర్‌ల బౌలింగ్

ఆస్ట్రేలియాలో ఎమ్. సి. సి. తొలి విజయానికి కారణం

ఎడిలైడ్, నవంబరు 3: ఎమ్. సి. సి. జట్టు ఈవేళ 9 వికెట్ల తేడాతో దక్షిణ ఆస్ట్రేలియాను ఓడించారు. సర్రే స్పిన్నర్స్ జిమ్ లేకర్, టోనీలాక్ విశేషమైన సామర్థ్యంతో బౌల్ చేసి, ఆస్ట్రేలియా పర్యటనతో తమ జట్టు తొలి విజయానికి కారణమైనారు.

నిబంధనలు అనుమతించకపోయినా ఈ వేళ ఆటను మరొక అర్థగంట వ్యవధి ఇచ్చారు. ఆ వ్యవధిలో ఎమ్. సి. సి. జట్టు విజయం సాధించారు. శ్రీ వాకే ఈ బోటి రేపు మంగళి ఉండేది

దక్షిణ ఆస్ట్రేలియాజట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 194 పరుగులకు అవుటయ్యారు. లేకర్ 70 పరుగులకు 8 వికెట్లు, లాక్ 65 పరుగులకు 4 వికెట్లు, పైచేర 28 పరుగులకు ఒక వికెట్ తీశారు.

తరువాత ఎమ్. సి. సి. జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో ఒకవికెట్ నష్టానికి 115 పరుగులు చేశారు. రిఛర్డ్‌సన్ 40, మిలన్ 38 (నాట్ అవుట్), గ్రాబ్ 9 (నాట్ అవుట్) పరుగులు చేశారు.

ఈ బోటిలో లేకర్ మొత్తం 101 పరుగులకు 10 వికెట్లు తీసుకొన్నారు.

స్కోరు వివరాలు: దక్షిణ ఆస్ట్రేలియా—165, 194 ఎమ్. సి. సి.—245, ఒక వికెట్‌కు 115.

ఆంధ్ర, కేరళ జట్ల గెలుపు

త్రివేండ్రమ్, నవంబరు 3: కేరళ జట్టు ఈ వేళ గుజరాత్‌ను రెండు గేమ్సుతో ఓడించి అంతర విశ్వవిద్యాలయ వాలీబాల్ టూర్నమెంటు దక్షిణ మండలం ఫైనల్‌లో ప్రవేశించారు. స్కోరు 15-9, 15-8.

ఆంధ్రజట్టు 2-1 గేమ్సుతో ఉస్మానియాను ఓడించారు. స్కోరు 9-15, 15-11, 15-2.

రెండు పైనూరు, బరోడాజట్లకు; కర్నాటక్, మద్రాసు జట్లకు బోటీలు జరుగవలసి

మద్రాసుసిటీ గెలుపు

మద్రాసు, నవంబరు 4: మద్రాసు సిటీ జట్టు మెరీనా మైదానంలో జరిగిన క్రికెట్ బోటీలో నిన్న ఒక ఇన్నింగ్స్, 84 పరుగుల తేడాతో జిల్లాల జట్టును ఓడించి, ఈ ఏడాది కూడా డాక్టర్ సి. వి. రామస్వామి అయ్యర్ షీల్డ్ గెలుపొందారు. ఈ జట్లకు జరిగిన రెండవబోటీ ఇది.

స్కోరు వివరాలు: సిటీజట్టు—మొదటి ఇన్నింగ్స్ 294 పరుగులు.

జిల్లాల జట్టు - 62, 148.

దివాన్ గెలుపు

కటక్, నవంబరు 2: బారాబటి స్టేడియమ్‌లో జరిగిన టూర్నమెంటులం టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్స్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో జాతీయ ఛాంపియన్ జి. ఆర్. దివాన్ ఈ వేళ హెచ్. బక్లీ ను ఓడించారు. స్కోరు 21-12, 21-14, 16-21, 22-20.

పురుషుల డబుల్స్ ఫైనల్‌లో దివాన్ ఘోష్, సమీర్ ముఖర్జీ (బెంగాల్)కి దివాన్, ఇరాన్ జట్టు ఓడించారు. స్కోరు 21-14, 9-21, 21-19, 21-18.

స్త్రీలసింగిల్స్ ఫైనల్‌లో కపూరి ఎస్. దత్తా (బెంగాల్), శ్రీమతి కాంతాకర్మ (బెంగాల్)ను ఓడించారు. స్కోరు 21-18, 21-18, 14-21, 21-9.

జూనియర్ సింగిల్స్ ఫైనల్‌లో హెచ్. బక్లీ, పాదరిని ఓడించారు. స్కోరు 21-11, 20-22, 21-11, 21-16.

వెస్టిండీస్ జట్టు

బొంబాయి, నవంబరు 4: వెస్ట్ ఇండీస్ క్రికెట్ జట్టు ఇక్కడి బ్రాబోర్న్ స్టేడియంలో ప్రారంభి మరొకటి ఆడుతోంది. ఈ బోటీలో పాల్గొనే వెస్ట్ ఇండీస్ జట్టును ఈదివున పేర్కొన్న వారిలో నుంచి ఎన్నుకొంటారు. ఫ్రాంక్ వాలెన్టైన్ (కెప్టన్): జాన్‌హాల్ ఆర్. గిల్‌క్రిస్ట్, సి. స్మిత్, ఇ. అట్కిన్సన్, ఆర్. వైట్, జి. హాబర్స్, సి. హంట్, టి. ఇథర్, ఎల్. గిబ్స్, ఆర్. కన్హాయ్, డబ్ల్యు. రోడ్రిగెజ్ కె. టేలర్.

వెస్ట్ ఇండీస్ ఆటగాళ్ళు నిన్న ఇక్కడి టెస్ట్‌లో ప్రాక్టీసు చేశారు. గిల్‌క్రిస్ట్ చాలా చక్కగా బాల్ చేశారు. హాబర్స్, స్మిత్ చక్కగా బాట్ చేశారు.

యు. ఆర్. సి. గెలుపు

విజయవాడ, నవంబరు 1: ఇక్కడి ఎస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. కళాశాల మైదానంలో జరిగిన క్రికెట్ బోటీలో యు. ఆర్. సి. జట్టు 9 పరుగుల తేడాతో కళాశాల జట్టును ఓడించారు.

కళాశాల స్పిన్నర్ ఎస్. కిరణ్యాచారి చాలా సమర్థంగా బాల్ చేసి 14 పరుగులకు 7 వికెట్లు తీసుకొన్నారు.

స్కోరు వివరాలు: యు. ఆర్. సి జట్టు-పరుగులు (గోపాలకృష్ణ 17; ఎస్. కిరణ్యాచారి 14 పరుగులకు 7 వికెట్లు)

కళాశాలజట్టు-82 పరుగులు (గోపాలకృష్ణ 5 వికెట్లు, ఎస్. రామారావు 8 వికెట్లు, కె. రామారావు 2 వికెట్లు తీసుకొన్నారు.)

బీవుడోలులో కబడి రిఫరీ పరీక్ష

విజయవాడ, నవంబరు 2: భారత కబడీ సమాఖ్య నవంబరు 9 వ తేదీని అన్ని రాష్ట్రాలలోను 'రిఫరీ' పరీక్ష నిర్వహిస్తున్నది. ఆంధ్రలో పరీక్ష ఆ తేదీని లోగడ ప్రకటించినటుగా విజయవాడలో గాక రాష్ట్రకబడీ బోటీలు ఏర్పాటుచేసినభీమడోలు (గ్రామం (పశ్చిమ గోదావరిజిల్లా)లో జరుగుతుందని రాష్ట్రసంఘ కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణ తెలియ పరచుతున్నారు. పరీక్ష ఆ తేదీని ఉదయం 8 నుంచి 11 గంటలవరకు జరుగుతుంది. ప్రవేశరుసుం అయిదు రూపాయలు. పరీక్షకు హాజరుకాగోరేవారు నవంబరు 7 వ తేదీలోగా రాష్ట్ర సంఘ కార్యదర్శి (ఆంధ్ర లయోలా కళాశాల, గుణదలపోస్టు, విజయవాడ)కి తమ దరఖాస్తులు పంపవలసి ఉన్నది. ఉత్తీర్ణులు అయినవారిని కబడీ సమాఖ్య రిఫరీలుగా నిర్ణయిస్తుంది.

టెనికాయిట్ టూర్నమెంటు

తిరుత్తిని, అక్టోబరు 31: గోపాల్ పౌర్ణక వ్యాయామసంఘం ఈ నెల 18, 19 తేదీలలో ఇక్కడి బోర్డు ఉన్నత పాఠశాల మైదానంలో టెన్నికాయిట్ టూర్నమెంటు నిర్వహించిన ది. 12 జట్లు పాల్గొన్నవి. డబుల్స్ ఫైనల్‌లో తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థులజట్టు తిరుత్తినిజట్టును ఓడించారు. గెలుపొందిన జట్టులో జానార్దనం, చంద్రశేఖరం ఉన్నారు.

బహుమతి ప్రదాన సందర్భంలో జరిగిన సభకు శ్రీ వి. కనకసభాపతి అధ్యక్షత వహించారు. శ్రీ కె. బాలకృష్ణన్ స్వాగతపదాలు పలికారు.

[illegible] బహుమతులు, స్వరపతకాలు బహూకరించారు. కుల శేఖరం, జి. సుబ్రహ్మణ్యం, కె. సత్యనారాయణ, టి. సుబ్రహ్మణ్యం, పి. జగదీశరెడ్డి, ఎస్. శ్రీనివాసన్‌లకు ప్రత్యేక బహుమతులు ఇచ్చారు. శ్రీ కె. జగదీశరెడి వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

ఉన్నతపాఠశాల విద్యార్థుల క్రీడలు

తెనాలి, అక్టోబరు 30: ఇక్కడి తాలూకా హుయ్యారీ సెకండరీ పాఠశాల వార్షిక క్రీడల పోటీలు ఈ నెల 28, 29 తేదీలలో జరిగినవి. పైతరగతుల సీనియర్ ఛాంపియన్‌షిప్ కప్పును వి. శ్రీమన్నారాయణ (ఆరవఫారం) కింద తరగతుల సీనియర్ ఛాంపియన్‌షిప్ కప్‌ను కె. వసంతరావు (మూడవఫారం పైతరగతుల ఇంటర్మీడియేట్ ఛాంపియన్‌షిప్ కప్‌ను జె. సాంబశివరావు (బాలురవఫారం). క్రింది తరగతుల ఇంటర్మీడియేట్ ఛాంపియన్‌షిప్ కప్‌ను ఎస్. బుల్లెయ్య (మూడవఫారం) గెలుపొందారు. బాలికల సీనియర్ ఛాంపియన్‌షిప్ కప్‌ను వి. కె. కాయమ్మ (రెండవ ఫారం) ఇంటర్మీడియేట్ ఛాంపియన్‌షిప్ కప్‌ను జి. కమలాదేవి (మూడవఫారం) గెలుపొందారు.

విద్యార్థుల 'సూర్పి పార్టీ'లో మ్యునిసిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసరు అయిన శ్రీ పి. జాగధూపణం జాయిదు పాల్గొనడం స్వీకరించారు. బహుమతి ప్రధాన సందర్భంలో జరిగిన సభకు పబ్లిక్ వర్కర్స్ జడ్జి శ్రీ కె. చంద్రపాల్ అధ్యక్షత వహించారు. బాలికల పాఠశాలల ఇన్‌స్పెక్ట్రెస్ శ్రీమతి టి. బాల సుందరం బహుమతులు పంచిపెట్టారు. శ్రీ వి. కృష్ణమూర్తి నివేదిక సమర్పించారు. శ్రీ పి. రామకృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

సంగ్రహవార్తలు

హైదరాబాద్, నవంబరు 3: పొదుపుపుద్యమం ప్రచారమునకు పనికి వచ్చు పాటలు, గీతాలపోటీకి అందిన వానిని పరిశీలించనెనిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పాటు చేయదలచారు. బాగావున్న పాటలకు ప్రథమబహుమతి క్రింద రు. 100 లు, ద్వితీయ బహుమతి క్రింద రు. 50 జాతీయప్రణాళికా పొదుపుపత్రాల రూపంలో ఇవ్వగల పోటీలోగడహింది, తెలుగు భాషలలో జరిగింది,

మచిలీపట్నం-హైదరాబాదు రోడ్డులో 115/1 నెంబరుగల హోటేలు మీద వున్న వంతెనను తనిఖీనిమిత్తం నవంబరు 19 నుండి 26 వరకు రాకపోకలకు మూసివేస్తారు.

సెప్టెంబరు నెలలో ఉద్యోగుల భీమా పథకంక్రింద 441 మంది కార్మికులు నమోదుఅయ్యారు. నెలాఖరుకు నిరక్షరంగా నమోదైన కార్మికులకు అక్షరాస్యత కలిగిన కార్మికులు 587 మంది వున్నారు.

హైదరాబాదులో ఆంధ్రదేశ చేనేత సహకారసంఘ వస్త్రనిలయాలకు మంత్రి గోపి భగవంతరావు అక్టోబరు 27 న ప్రారంభోత్సవం చేశారు.

కార్మిక వివాదాలు

గిరిగారి పరిష్కార పద్ధతి

ఆలీఘర్, నవంబరు 2: వివిధ పరిశ్రమలలో కార్మిక సంబంధమైన వివాదాలు వచ్చినప్పుడు వాటిని పరిష్కారం చెయ్యడానికి యు. పి. గవర్నరు శ్రీ వి. వి. గిరి నేడు ఒక అవస్థల పద్ధతిని ఒకదాన్ని సూచించారు. ఈ పద్ధతి ప్రస్తుతం అమలు లేకపోయినా, దీన్ని గూర్చి బాగా ప్రచారంచేస్తే, అది ప్రజలలోకి ఎక్కుతుందని, ఎక్కినతర్వాత సుమ్మ సంప్రదాయాలు, దాన్నిగురించి, ఏర్పడగలవని ఆయన అన్నారు.

శ్రీ గిరిగారు చెబుతున్న ఈ పంచ అవస్థల పథకం స్వయారూపం ఇట్లావుంది. (1) కార్మికులు యజమానులు పరుషీగా తగాదాలను గురించి ఆలోచించుకోగలితే, చాలావరకు అవి సమసిపోయే అవకాశం ఏర్పడుతుంది. కాబట్టి ముందు ప్రతి పరిశ్రమలోను ఇటువంటి పనిషీ ఆలోచనలకుగాను శాశ్వత సమా ధాన సంఘాలు ఏర్పాటు కావాలి. దీన్ని యజమానులు, కార్మికులు కలిసి తమ చిత్తమును నచ్చిన ప్రతినిధులతో ఏర్పాటు చేసుకు నేట్లు ప్రభుత్వం చూడాలి. కార్మికుల మధ్య, యజమానుల మధ్య వచ్చే అన్నిరకాల తగాదాలను, ఈ సంఘాలు ఏ పరిశ్రమకు అపరిశ్రమలో, అక్కడే పరుపాటు పొందేట్లు కృషి చేస్తూవుండాలి.

(2) ఈ శాశ్వత సంఘాలు ఆ తగాదాల పరిష్కారం కాకపోతే, వాటివివరాలు తెలుసుకు నేందుకు, వాటి పంగతి ఏమిటో కనుక్కు నేందుకు ప్రతి రాష్ట్రంలోను, కేంద్రంలోనూ శాశ్వత పరిశీలక వ్యవస్థలు వుండాలి. ఈ వ్యవస్థలలో నిపుణులే పనిచేస్తూ వుండాలి. వీరు డబ్బుకు, సాంకేతిక పద్ధతులకు సంబంధించిన సమస్యా రాశిని పోగుచేస్తూ వుంటారు. ప్రతి పరిశ్రమకు సంబంధించి, విశ్రాంత నిపుణులసంఘాలు వుంటాయి. ఈ సంఘాలలో యజమానుల ప్రతినిధులు, కార్మికుల ప్రతినిధులు, సాంకేతిక నిపుణులు సభ్యులుగా వుంటారు. సమాధానసంఘం స్థాయిలో పరిష్కారం కాని తగాదాలను వీరికి పంపాలి. అప్పుడు వీరు ఆ తగాదాలను పరిష్కారం చెయ్యడానికి పూనుకుంటారు.

(3) ఈ సంఘాలలో గూడా పరిష్కారంకాని తగాదాలను, ప్రభుత్వం పూనుకుని, పరిష్కరించదగతకు పంపించడానికి, అందరిని ఒప్పించాలి. ఒక్క ప్రభుత్వమేగాక, కార్మికులసంఘాలు, యజమానుల సంఘాలుగూడా ఇందుకు కృషి చెయ్యాలి.

(4) తగాదాలలో పార్టీలు ఒప్పుకున్నతర్వాత, వాటిని పరిష్కర్తల దగ్గరకు పంపించాలి. ఈ పరిష్కర్తలను ప్రభుత్వం, యజమానులతోను, కార్మికులతోను సంప్రదించి నియమించాలి.

(5) ఆపరిష్కర్తల దగ్గరగూడా ఆ తగాదాలు పరిష్కారం కాకపోతే, అప్పుడు, వాటిని ఒక "అంపైర్" దగ్గరకు పంపించాలి. కార్మిక వివాదాల సంగతులన్నీ తెలిసివుండి, వాటిని పరిష్కరించడంలో దక్షుడైన వానిని ఈ "అంపైర్" గా నేస్తూవుండాలి. ఇతనికి సలహా ఇచ్చేందుకు యజమానుల ప్రతినిధులను, కార్మికుల ప్రతినిధులను గూడా వేసి, వారి సహాయంతో, ఆ "అంపైర్" అతిగాదాలను పరిష్కరించే టట్లుచూడాలి.

ఒక 10 సంవత్సరాలపాటు ఈ అవస్థల పద్ధతి ప్రచారం చేస్తూ, అమలు జరుపుతూ వుంటే, సమర్థులయిన కార్మికవివాద పరిష్కర్తలు దేశంలో తయారుకాగలదని శ్రీ గిరిగారు భావిస్తున్నారు.

అణ్వస్త్రపరీక్షలకు శాశ్వతంగా స్వస్తి

ప్రపంచ ప్రముఖుల విజ్ఞప్తి

న్యూయార్క్, అక్టోబరు 30: జనీవాలో సమావేశం అవుతున్న బ్రిటన్, అమెరికా, రష్యా- యీయాడు అణ్వస్త్రదేశాల ప్రతినిధులకు ప్రపంచ ప్రముఖులు కొందరు ఒక విజ్ఞప్తి పంపించారు. దీనిపై సంతకాలు చేసినవారిలో శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి, శ్రీమతి ఎలియనార్ రూజ్వెల్ట్, జాకీర్ అల్బర్ స్వీజర్, శ్రీ బ్రిగ్వేలీ లార్ బెర్ట్రాండ్ రస్సెల్, డాక్టర్ జూలియస్ నిమోలర్ ప్రభృతులు ఉన్నారు.

అత్యంత ప్రధానమైన విషయాన్ని మీకు నివేదిస్తున్నాము. మా ఆశలు మీమీద నే ఉన్నవి.

ప్రపంచ శాంతిసమస్యకు సంబంధించిన ఒక ముఖ్యవిషయానికి అంతరాలోపణ చెయవలసి ఉంది. అంతర్జాతీయంగా ఒకతనిఖీ వ్యవస్థను ఏర్పాటు చేస్తూ అణ్వస్త్ర పరీక్షలకు శాశ్వతంగా స్వస్తి చెప్పటానికి పూనిక వహించాలి.

'ఈ విషయంలో అంతరాలోపణ జరుపవలసిన బాధ్యతేమిటి. మీరట్లా ఉపక్రమిస్తారనే మేము ఆశిస్తున్నాము. మీ కృషి జయప్రదంకావాలి' అని యీ విజ్ఞప్తిలో ఉన్నట్టు సజావు అయిన అణ్వస్త్ర విధానానికి కృషి చేస్తున్న జాతీయసంఘం ప్రకటించింది.

FOR QUALITY Perfumes
FIRST & FOREMOST IN INDIA
P.M. Rathod & CO., PVT. LTD. RATLAM (M.P.)

Some of our Outstanding PREPARATIONS
* NINE FLOWERS
* FANCY FLOWER
* ROYAL MUSK
* KESARIN
* BOQUET "48"
* GULESHABBO
* MASTANA
* ROYAL JASMIND
* NIGHT QUEEN

IMPORTANT
P. M. RATHOD & CO., PVT. LTD. IS AT RATLAM ONLY AND HAS NO BRANCH AT RAJKOT OR ELSEWHERE. BEWARE OF IMMITATIONS.

MPS

స్టాకిస్టులు { 1. మెసర్స్ బాను ట్రేడింగ్ కంపెనీ, పి. టి. మద్రాస్-8. 2. మెసర్స్ పారిస్ పెర్ఫ్యూమెరీ స్టోర్లర్, మద్రాస్-8.

మద్రాసు రేసులు 1958-1959

(S.I.T.C. రేసింగు రూల్సు ప్రకారం)

తేదీలు:

58 నవంబరు	పందెములు	....	నవంబరు	9,16,23,30
58 డిసెంబరు	పందెములు	....	డిసెంబరు	7,14,21,28
59 జనవరి	పందెములు	....	జనవరి	1,4,11,14,18,26
59 ఫిబ్రవరి	పందెములు	....	ఫిబ్రవరి	1,8,15,22
59 మార్చి	పందెములు	....	మార్చి	1,8,15

రోజువారి ప్రవేశరుసుములు (పన్నుతోసహా)

1వ అవరణం మద్రాసు గోల్ఫ్ క్లబ్, సౌత్ ఇండియా డర్బీ, సౌత్ ఇండియా సెయింట్ లెజర్ రోజులన్నింటిలో .... పురుషులు 1 కి రు. 6. స్త్రీలు 1 కి రు 4.

మద్రాస్ గోల్ఫ్ క్లబ్, సౌత్ ఇండియా డర్బీ, సౌత్ ఇండియా సెయింట్ లెజర్ రోజులలో .... పురుషులు 1 కి రు. 7. స్త్రీలు 1 కి రు. 5.

సీజన్ టిక్కెట్లు (అందరికీ) పురుషులకు 1 కి రు. 100 స్త్రీలకు 1 కి రు. 55.

2వ అవరణం అన్ని రోజులు అందరికీ రు. 3/-

12 యేండ్లు అంతకు లోబడిన వయస్కులగల పిల్లలకు యేఅవరణములోకి గాని ఏ పరిసరిలోగాని ప్రవేశములేదు.

గిండి, మద్రాసు-16.

జి. ఆర్. డోగ్రా, సెక్రటరీ, మద్రాస్ రేస్ క్లబ్.

కొద్ది సన్‌లైట్ చాలా బట్టలను ఉతికింది
-అట్లు చేసినట్టిది దాని అధిక సురగ

సన్‌లైట్ సబ్బు బట్టలను తెల్లగాను కాంతిగాను ఉతుకును.

S. 263-X76 TI

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి ఉత్పత్తి.

[illegible] ఇటీవల బొంబాయిలో, ఫిలాజ్ పాంటెక్ కలాల ఫ్యాక్టరీ వందర్శించారు. ఈ చిత్రంలో ఎడమవైపున ఉన్నవారు కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వల్లభదాస్ కె. పాంగ్రీ.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.